# తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 29 ❖ Issue - 9 ❖ July 2022




# We congratulate

# TANA

## on it's
## Successful completion of
## 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-29 Issue-9
July 2022

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



***President***
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

***Executive Vice President***
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

***Immediate Past President***
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

***Secretary***
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

***Treasurer***
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

***Joint Secretary***
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

***Joint Treasurer***
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

***Community Services Coordinator***
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

***Cultural Services Coordinator***
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

***Women Services Coordinator***
**Uma Katiki**

***International Coordinator***
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com

***Sports Coordinator***
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

***Councilor-at-large***
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

***Chairman, Board of Directors***
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

***Chairman, Foundation***
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

***Regional Coordinators***
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA




ముఖచిత్రం: రాచకొండ విశ్వనాథ శాస్త్రి
చిత్రకారుడు: బాపు



తానా-గ్రేస్ ఫౌండేషన్
మెగా కేన్సర్ వైద్య శిబిరం
14



TANA Foundation
Laptops Distribution
16



యజ్ఞేశ్వర శతకము
పద్యగాన మహోత్సవం
18




తనికెళ్ల భరణిగారితో
ముఖాముఖి కార్యక్రమం
22



TANA Harrisburg Tennis
Doubles Tournment
32



TANA Mid Atlantic
Philly Spoorts Day
26



రావిశాస్త్రి కథ
'వర్షం'
34

## ఇంకా...

Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12

కవిత
అలా...
- లక్ష్మి కందిమళ్ల ... 41

వంశీ ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి
అన్వేషణ-1 ... 42

కథ
స్వామీజీస్
- శైలజ చందు ... 54

*Poem*
Walking by Godavary River
on a Rainy Evening
- *Satyam Sikha Moorty* ... 61

ఆరు నెలల్లో ఆరు హిట్లే
- శ్రీ ఆట్లూరి & జలపతి ... 62



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ శుభాకాంక్షలు!

తెలుగు సాహిత్యచరిత్రలో ఎంతోమంది హేమాహేమీ రచయితలున్నారు.

సాహిత్యం ప్రజల పక్షాన ఉండాలి అన్న దృక్పథంలో తనదైన శైలిలో రచనలు సాగించిన రచయిత రాచకొండ విశ్వనాథశాస్త్రి.

సాహిత్యం అంటే కాలక్షేప వ్యాపకం కాదు, దానికి నిర్దిష్టమైన ప్రయోజనం వుందని నమ్మి, అదే పంథాలో రచనలు చేసిన వారిలో రావిశాస్త్రి అగ్రగణ్యుడు. కథ, నవల, నాటకం, వ్యాసం ఇలా అన్ని ప్రక్రియల్లోనూ ఆయనదొక ప్రత్యేక బాణీ. ముఖ్యంగా ఉత్తరాంధ్ర మాండలికం ఆయన ప్రత్యేకత.

‘ప్రతీ రచయిత తాను రాస్తున్నది ఏ మంచికి హాని కలిగిస్తోందో, ఏ చెడ్డకి ఉపకారం చేస్తోందో ఆలోచించవలసిన అవసరం వుందని నేను తలుస్తాను. మంచికి హాని, చెడ్డకి సహాయమూ చెయ్యకూడదని నేను భావిస్తాను,’ అనే స్పష్టమైన దృక్పథంతో ప్రజలను చైతన్యపరిచే రచనలు చేసిన రచయిత రాచకొండ విశ్వనాథశాస్త్రి. ఆయన రచనల్లో ‘ఆరు సారా కథలు’ ఒక గొప్ప రచన.

పిపీలికం, ఆరు సారా కథలు, బుక్కులు, బాకీ కథలు, సొమ్ములు పోనాయండి, అల్పజీవి, రాజు-మహిషి, ఇల్లు, నిజం, అసంపూర్తిగా వదిలేసిన రత్తాలు-రాంబాబు- ఇవన్నీ వేటికవే సాటి.

రావిశాస్త్రి శతజయంతి సందర్భంగా బాపు గీసిన ఆయన చిత్రంతో ఈ సంచిక ముఖచిత్రం అలరించింది. తెలుగుభాషకీ, సాహిత్యానికి ఎంతో కృషి చేసిన వారిని స్మరించుకోవడం ఒక ప్రత్యేక అవసరం.

ఈ సంచికలో రావిశాస్త్రి ‘వర్షం’ కథ ప్రచురించాము.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం



**ANJAIAH CHOWDARY LAVU**
***President - 2021-23***

తానాపత్రిక పాఠకులకీ, తానా సభ్యులకీ, కార్యకర్తలకీ అందరికీ నమస్కారం.

తానా సంస్థ తరపున మీ అందరికీ ఒక శుభవార్త.

వచ్చే సంవత్సరం 2023 జూలై 7, 8, 9 తేదీలలో 23వ తానా మహాసభలు ఫిలడెల్ఫియా నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తానా బోర్డ్, కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ 23వ మహాసభలకి రవి పొట్లూరి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ సభలు విజయవంతంగా జరపడానికి మీ అందరి సహాయ సహాకారాలు అందించాలని ప్రతి ఒక్కరినీ కోరుకొంటున్నాను.

తానా ప్రపంచ సాహిత్యవేదికగా ప్రతీ నెల నిర్వహించే కార్యక్రమంలో గత నెలలో 'మేము సైతం' అన్న కార్యక్రమం అద్భుతంగా జరిగింది.

ఇవే కాకుండా, ఫుడ్ డ్రైవ్, SAT కోచింగ్ వంటి కార్యక్రమాలు ఈ వేసవిలో నిర్వహిస్తున్నాము.

ఇంకా క్లీవ్‌లాండులో AG FinTax Cricket Cup-2022 (Cleveland) టోర్నమెంట్ వివిధ నగరాల్లో నిర్వహిస్తున్నారు. ఈ ఫైనల్స్ సెప్టెంబర్‌లో

జరుగుతాయి. అలాగే, *TANA Charlotte team conducted Tennis Tournament* విజయవంతంగా నిర్వహించారు.

అలాగే *Harrisburg Tennis Doubles Tournament* కూడా ఘనంగా జరిగింది. ఇవికాకుండా ఒంగోలులో ఉచిత వినికిడి పరీక్షలు, ఖమ్మంలో కేన్సర్ మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించాము.

తానా, టాన్‌టెక్స్ సంయుక్త నిర్వహణలో ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి గారితో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాము. ఎంతోమంది సాహితీ అభిమానులు ఈ కార్యక్రమానికి విచ్చేసారు.

ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన విషయం- తానా బాలోత్సవ్ కార్యక్రమం. ఎంతోమంది పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

తానా సాహిత్యవేదిక ఆధ్వర్యంలో 'జానపద సిరులు' కార్యక్రమం అద్భుతంగా జరిగింది.

ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన తానా సభ్యులకీ, పాల్గొన్న వారికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు.

రాచకొండ విశ్వనాథశాస్త్రి శతజయంతి సందర్భంగా రావిశాస్త్రి ముఖచిత్రంతో ఈ సంచికని అలరించడం తెలుగు సాహిత్యాభిమానులకి తానా సమర్పించే చిరు కానుక.

మరలా వచ్చే నెల మరిన్ని విశేషాలతో కలుసుకుందాం,

మీ

అంజయ్య చౌదరి లావు

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*




**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*




**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*




**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS


**Nagamalleswara Panchumarthi**
*Appalachian*


**Srinivas Vuyyuru**
*Capital*


**Sateesh Kommana**
*DFW*


**Sunil Koganti**
*Mid-Atlantic*


**Hanumantha Cherukuri**
*Midwest*


**Pradeep Kumar Gaddam**
*New England*


**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*


**Srinivas Gogineni**
*North*


**Sai Bollineni**
*North Central*


**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*


**Ravichandra Vadlamudi**
*Ohio Valley*


**Sarit Kommineni**
*Rocky Mountains*


**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*


**Ratna Prasad Gummadi**
*South West*


**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023

Est. 1977
www.tana.org



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*




**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*




**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*




**Srikanth Polavarapu**
*Treasurer*




**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ________________________________________________

Address: ________________________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________________________

Billing Address: __________________________________________________

CV Code: _______________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***



ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA
Our Youth are Our Heritage
Est:1977
www.tana.org
TANA CARES
TELEHEALTH
PLATFORM
BY BOARD CERTIFIED EXPERT DOCTORS
CONNECTING PATIENTS WITH DOCTORS ANYWHERE IN THE WORLD
EVERY SUNDAY
9:00 AM to 11 AM EST || 7:30 PM to 9:30 PM IST
Services Available:
• Family Medicine
• Internal Medicine
• Cardiology
• Orthopedics
• Pediatrics
• Psychologist
• Critical Care / Neurocritical Care / Sleep Medicine
Register yourself and join the Zoom call to get advice from expert doctors from USA, UK, INDIA etc.
Registration Link:
www.eglobaldoctors.com
eGlobalDoctors
Care for better life
ANJAIAH CHOWDARY LAVU, President
RAJA KASUKARTHI
Community Services Coordinator
BHARATH MADDINENI
Joint Treasurer
HITESH VADLAMUDI
International Coordinator
VENKAT MEESALA
SouthEast Regional Coordinator
SASHIDHAR JASTY
TANA Cares Chair
NAGESH DODDAKA
Visitor Insurance & Medical Services Chair

## తానా ఆదరణ

# తానా-గ్రేస్ ఫౌండేషన్ మెగా కేన్సర్ వైద్య శిబిరం

తెలుగు వారికి ఏదైనా చేయాలని పదే పదే తపించే ఉత్తర అమెరికా తెలుగు సంఘం, ఎప్పటికప్పుడు ఏదో ఒక రూపంలో ప్రజలకు దన్నుగా ఉంటోంది. ఏదో ఒక విధంగా ఆపన్న హస్తం అందిస్తూనే ఉంది. విద్యారంగం నుంచి ప్రకృతి విపత్తులు సంభవించి నప్పుడు, తెలుగువారికి అండగా నిలుస్తోంది. ఈ పరంపరంలో, తాజాగా వైద్యరంగంలో తెలుగు వారికి సేవలు పంచింది. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్‌లు సంయుక్తంగా ఖమ్మంలో మెగా కేన్సర్/ మెడికల్ శిబిరాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమం ఘన విజయం సాధించింది.

జూన్ 26న ఖమ్మంలో నిర్వహించిన మెగా కేన్సర్ వైద్యశిబిరంలో 450 మందికి పైగా ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని తానా సంయుక్త కార్యదర్శి మురళి తాళ్లూరి తెలిపారు. మొత్తం 332 మందికి వివిధ కేన్సర్ వ్యాధులకు సంబంధించి స్క్రీన్ టెస్టులు విజయవంతంగా నిర్వహించినట్టు పేర్కొన్నారు. అదేవిధంగా ఇతర వ్యాధుల పరీక్షలను కూడా నిర్వహించినట్లు తెలిపారు.

ఈ మెగా కేన్సర్ వైద్యశిబిరానికి ఖమ్మం జిల్లాలోని వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే రాములు నాయక్, ఖమ్మం ఎం.ఎల్.సి. మధు తాత, మాజీ డైరెక్టర్ జరుగుల శ్రీనివాస్, సునీల్ సవిల్, ATMA కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణతో సహా పలువురు పాల్గొన్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే,














### *మొత్తం 332 రిజిస్ట్రేషన్‌ల సమాచారం*

BP-332, GRBS-332, SPO2-332, Mammogram-94, X-Ray-69, Papsmear-74, New Diabetes-18, New Hypertension-17, Aneamicia -10, Fibro Adenoma-4, Lumps-5, Cysts-3, Oral cavity-3, Hyperthyroidism-6

ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమాన్ని కొనియాడినట్టు పేర్కొన్నారు. అదేవిధంగా ఎనిమిది గ్రామాల ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేసినట్టు చెప్పారు.

ఈ కార్యక్రమానికి సహకరించిన తానా ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ, ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, జై తాళ్లూరి, విద్యా గారపాటి మరియు శ్రీకాంత్ పోలవరపు లకు తానా సంయుక్త కార్యదర్శి మురళి తాళ్లూరి కృతజ్ఞతలు తెలియజేసారు.



# తానా ఆదరణ

# Tana Foundation Adarana Laptops Distribution





Tana Foundation's support - Donor Lakshman Parvathaneni distributed laptops on to four poor students in NTR District, Vijayawada and four poor students in Hyderabad, Telangana. On this occasion, Lakshman Parvataneni spoke and wished students to achieve higher peaks using computers.

## తానా ఫౌండేషన్ ద్వారా శ్రీని యలవర్తి వితరణ



తానా ఫౌండేషన్ ఆదరణ కార్యక్రమం ద్వారా దాత శ్రీని యలవర్తి కృష్ణా జిల్లా, తిరువూరు మండలం, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన ముగ్గురు నిరుపేద విద్యార్థులకు లాప్‌టాప్‌లు అందచేసారు. ఈ సందర్భంగా శ్రీని యలవర్తి మట్లాడుతూ కంప్యూటర్‌ని ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు.



WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



**HEALTH INSURANCE FOR IT COMPANIES**

**BUSINESS INSURANCE**

**VISITORS INSURANCE**



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

## డాలస్‌లో గంగాప్రవాహంలా సాగిన

# 'యజ్ఞేశ్వర శతకము' పద్య గాన మహోత్సవం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మరియు ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (టాంటెక్స్) సంయుక్తంగా జూన్ 25న 'యజ్ఞేశ్వర శతకము' పద్య గాన మహోత్సవం కార్యక్రమాన్ని డాలస్‌లో ఘనంగా నిర్వహించారు.

డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన సాహితీప్రియులు అందరికీ సాదర స్వాగతం పలికి, తానా మరియు టాంటెక్స్ సంస్థలు కలసి పనిచేస్తూ మున్ముందు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తాయని తెలిపారు. అలాగే తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు సారథ్యంలో ప్రపంచవ్యాప్తంగా అనేక సాహిత్య, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం అని, అందరూ తానా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కోరారు. తెలుగు సారథి, తానా పూర్వాధ్యక్షులు, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూరను వేదిక పైకి ఆహ్వానించి సభకు అధ్యక్షత వహించవలసిందిగా కోరారు.

సభాధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర సభను ప్రారంభించి, ఒక కవి సినీ ప్రస్థానంలో వుంటే అక్కడి వరకే పరిమితం అవుతారు, కాని ఈ కవి సామాజిక స్పృహ కలిగినటువంటి కవి. అందుకే ఎన్నో పేరడీలు, దండకాలు, సినీ గేయ రచనలు చేశారు. ఇప్పటికి దాదాపు 28కి పైగా శతకాలు రాశారు. తెలుగుభాష మీద ప్రజలకు అనురక్తి, స్ఫూర్తి కలిగించాలి అనే ఉద్దేశంతో అద్భుతమైనటువంటి ఎన్నో రచనలు చేశారు. తెలుగుభాషే తన ఆశ, ధ్యాసగా, తన జీవన యానాన్ని సాగిస్తున్నటువంటి మిత్రులు వేదకవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావుగారికి మీ అందరి హర్షధ్వానాల మధ్య మరొకసారి స్వాగతం పలుకుతూ ఈనాటి కార్యక్రమాన్ని ప్రారంభించవలసిందిగా కోరారు.

వేదకవి శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మట్లాడుతూ ఈరోజు సకల దేవతామూర్తులు కొలువైనటువంటి పవిత్ర వరసిద్ధి హనుమాన్ దేవాలయంలో









దైవదర్శనంతో ఒక దివ్యమైన అనుభూతిని పొందుతూ ఈ సభకు వచ్చాను అన్నారు. శ్రీ జొన్నవిత్తులగారిని జ్ఞాపిక ఇచ్చి, '21వ శతాబ్దపు శతక సార్వభౌమ' అనే బిరుదుతో సత్కరించారు.

టాంటెక్స్ అధ్యక్షులు ఉమామహేష్ పార్నపల్లి వందన సమర్పణలో మట్లాడుతూ శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావుగారు ముఖ్య అతిధిగా రావడం చాలా ఆనందంగా ఉందని, తానా-టాంటెక్స్ కలసి ఇకముందుకూడా అలాగే పరస్పర సహకారంతో మరిన్ని మంచి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డా. ప్రసాద్ తోటకూర, డా. పుదూర్ జగదీశ్వరన్, శ్రీకాంత్ పోలవరపు, సతీష్ కొమ్మన, చినసత్యం వీర్నపు, సతీష్ బండారు, భానుమతి ఇవటూరి, సత్యం కళ్యాణ్‌దుర్గ్, లెనిన్ వేముల, అనంత్ మల్లవరపు, వెంకట్ ములుకుట్ల, పరమేష్ దేవినేని, లోకేష్ నాయుడు కొణిదాల, డా. ఊరిమిండి నరసింహారెడ్డి, సుబ్రమణ్యం జొన్నలగడ్డ, డా. ప్రకాశరావు వెలగపూడి, విజయ్ కొల్లపనేని, చంద్రహాస్ మద్దుకూరి, పాలేటి లక్ష్మితో సహా ఎంతోమంది పుర ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి, విజయ


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org




Telugu Association of North America
Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
EXIT

వంతం కావడానికి సహకరించిన వివిధ కమిటీ సభ్యులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు, మీడియా ప్రతినిధులకు డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన కృతజ్ఞతలు తెలియజేశారు. నిరాటంకంగా నాలుగు గంటలపాటు వందలాదిమంది సాహితీ ప్రియులు, తెలుగుభాషపై ఉన్న మమకారంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సమావేశం చివరలో తానా పూర్వాధ్యక్షులు, డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ తనకు కళాశాల స్థాయిలో విద్యాబుద్ధులు నేర్పిన డా. ఎం. విజయ కుమార్, డా. ఎం. స్వర్ణకుమారి అధ్యాపక దంపతులు ఈ సాహిత్యసభలో ఉండడం తన అదృష్టమని అన్నారు. వారిని వేదికపైకి ఆహ్వానించి వారివురిని ఘనంగా సన్మానించి పాదనమస్కారం చేసుకున్నారు.





## తానా డాలస్‌లో విజయవంతంగా నిర్వహించిన

# తనికెళ్ళ భరణిగారితో ముఖాముఖి కార్యక్రమం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో స్థానిక ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాన్‌టెక్స్) సహకారంతో 'తనికెళ్ల భరణితో ముఖా ముఖి' కార్యక్రమం 17 జులై 2022న జరిగింది. అర్వింగ్‌లోని మైత్రీస్ బాంక్వెట్ హాల్లో ఆహ్లాదకరమైన వాతా వరణంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద మొత్తంలో ప్రేక్షకులు హాజరయ్యారు. తానా డాలస్, ఫోర్ట్ వర్త్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన సభకు విచ్చేసిన భాషాభిమానులకు, ముఖ్య అతిథి తనికెళ్ల భరణికి స్వాగతం పలికారు. డా. నల్లూరి ప్రసాద్ పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానం పలికారు.

తానా పూర్వాధ్యక్షులు డా. తోటకూర ప్రసాద్






సభకు అధ్యక్షత వహించి ముఖ్యఅతిథిని సభకు పరిచయం చేశారు. భరణి తన వృత్తి జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు, ఒడిదుడుకులు, కష్టసుఖాలు చవి చూశారన్నారు. వాటన్నిటినీ తట్టుకుని నిలబడ్డారు గనుకనే ఎవ్వరూ ఊహించనంత ఎత్తుకు ఎదిగారని పేర్కొన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండి, తన మూలాలను మర్చిపోకుండా, తాను నడిచి వచ్చిన దారులను తరచూ తడిమి చూసుకునే గొప్ప మనస్తత్వం కలిగిన వ్యక్తి అని ప్రశంసించారు. దాదాపు 800కి పైగా చిత్రాలలో విభిన్నమైన పాత్రలలో, వైవిధ్య భరితమైన నటనతో మూడుసార్లు నంది పురస్కారాలతో పాటు అనేక గౌరవాలు పొందారన్నారు. నాటక రచయిత, రంగస్థల నటుడు, సినీ సంభాషణా రచయిత, కవి, కథా రచయిత, సినీ నటుడు, సినీ నిర్మాత, సినీ దర్శకుడు తనికెళ్ల భరణికి స్వాగతం అంటూ వేదిక మీదకి ఆహ్వానించగానే కరతాళ ధ్వనులు మిన్నంటాయి.

దాదాపు రెండున్నర గంటలకు పైగా ఉత్సాహంగా సాగిన కార్యక్రమంలో ప్రేక్షకులు అడిగిన అనేక ప్రశ్నలకు భరణి ఓర్పుగా, నేర్పుగా, వినోదాత్మకంగా సమాధానాలిచ్చారు. ప్రవాసాంధ్రులు తమ పిల్లలకు తెలుగుభాష నేర్పే క్రమం, తెలుగుభాష, సాహిత్యాలకిచ్చే ప్రాముఖ్యం ప్రశంసనీయం అన్నారు. అమెరికా నుంచి భారతదేశం వచ్చి తెలుగు నేర్చుకుని, అవలీలగా అవధానాలు చేయగలిగే స్థాయికి చేరుకున్న యువకుడు, ఆస్టిన్ నగరవాసి అవధాని గన్నవరం లలిత్ ఆదిత్య భావితరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రవాసంలో నివసిస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలకు ఛందస్సు, వ్యాకరణం లాంటి సంక్లిష్టమైన అంశాలపై దృష్టిపెట్టకుండా


Telugu Association of North America
Telugu Association of North America
సుస్వాగతం
స్వాగతం



సరళమైన తెలుగును పెద్దబాలశిక్ష నుంచి బోధిస్తే సరిపోతుందన్నారు. తెలుగుభాష పరిరక్షణ, పరివ్యాప్తి కోసం సహాయసహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ తాను సంసిద్ధంగా ఉన్నానన్నారు. ఇంతటి మంచి కార్యక్రమం ఏర్పాటుచేసిన సన్నిహిత మిత్రులు, తానా పూర్వాధ్యక్షులు డా. తోటకూర ప్రసాద్‌కు, తానా, టాన్‌టెక్స్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

భరణి ఇటీవల రచించిన 'శ్రీకాళహస్తి మహత్యం', 'కన్నప్ప కథ', తాను వెలువరించిన బి.వి.ఎస్ శాస్త్రి రచించన 'భోగలింగ శతకం' నుండి కొన్ని పద్యాలను శ్రావ్యంగా ఆలపించి అందరినీ అలరించారు. కార్యక్రమం చివర్లో తానా, టాన్‌టెక్స్ సంస్థల నాయకులు తనికెళ్ల భరణిని 'బహుముఖ కళావల్లభ' అనే బిరుదుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అన్ని విధాల సహకారం అందించిన లోకేష్ నాయుడు కొణిదల, డా. ప్రసాద్ నల్లూరి, గిరి గోరంట్ల, వెంకట్ బొమ్మా, సతీష్ మండువ, కుమార్ నందిగం, కృష్ణ మోహన్ దాసరి, రవీంద్ర చిట్టూరి, అనంత్ మల్లవరపు, చంద్రహాస్ మద్దుకూరి, చలపతి కొండ్రగుంటలకు, మైత్రీస్ ఇండియన్ రెస్టారెంట్ యాజమాన్యానికి, ప్రసార మాధ్యమాలకు, ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘానికి, ఆహ్వానాన్ని మన్నించి సభకు విచ్చేసిన తనికెళ్ల భరణికి, భాషాభిమానులకు తానా డాలస్, ఫోర్ట్‌వర్త్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.





# TANA Mid-Atlantic Philly Sports Day Grand Success

TANA Mid-Atlantic team organized the Philly Sports Day event on July 9th,2022 and it was a grand success. Despite the last-minute change in the venue due to rainy weather, not a single team dropped their registration from the tournament.

13 Volleyball teams and 7 Throwball teams competed in the Philly sports event. The tournament was conducted from 8 AM until 6 PM in the evening at Aspiring Champions, King of Prussia, PA. A crowd of more than 300+ including participants gathered at the venue and made the tournament a grand success.

**Volleyball**

Winners – Bulldogs Aces

Runners – PSC Rockers

**Throwball**

Winners – RvaSurvivers

Runners – Royal Thunders

TANA Mid-Atlantic Regional Representative - Sunil Koganti along with the help of TANA Philly Team conducted the event. The event was primarily executed by Ranjit Mamidi, Ravi Potluri, and Satish Tummala with the help of volunteers Chalam Pavuluri, Gopi Vagvala, Prasad Krothapalli, Mohan Malla, Suresh Yalamanchi, Phani Kantheti, Koti Yaganti, Sambaiah Kotapati, Saroja Pavuluri, Viswanth Koganti, Chandrasekhar Basuthkar, Madan Mandapalli, Ramana Kumar, Sirisha Kondaveeti, Chaitanya Vadlapatla, Krishna Konagalla etc.

Thanks to our Grand Sponsor Venu Sangani (Spruce Infotech) and the sponsors The Rate Kings Mortgage LLC, Rakesh Mohindroo - Financial Professional (Prudential), and Raghu Yeddulapalli. The event trophies were sponsored by Spruce Infotech (Venu Sangani) and the breakfast for the event was sponsored by Raghu Yeddulpalli.

Thanks to TANA President Sri Anjaiah Chowdary Lavu and Sports Coordinator Shashank Yarlagadda for all the support. Special thanks to community leaders Ravi









Potluri (TANA 2023 Conference Coordinator), Ravi Mandalapu, Harnath Doddapaneni, Sriram Alokam, and Madan Inganti for gracing the event and appreciating the efforts of the local TANA team.

All the participants were thankful to the TANA team for providing them with the opportunity to play in the well-coordinated event along with delicious food & snacks. The TANA Philly team spent countless hours planning and conducting this event in a smooth fashion. Some of the feedback from the participating teams is listed below.

Thank you, TANA organizers, for organizing such a successful event! We had a great day and thanks for the great food!

Thank you, TANA, for organizing such games and lifting our spirits. It was a great day and we all had lot of fun along with playing the game. Hope to see you all again soon!










Thanks so much to all the organizers for this wonderful event. Had a fun filled day.

Hat's off to TANA for organizing the Throwball game for Women. Everything went amazingly well, and we cannot express how appreciative we are for everything that you guys did for boosting our energy levels. We thoroughly enjoyed the participation and meeting all great players. Looking forward for more such events.

Thanks to the Organizers, very well-organized n the food was very yummy... We truly enjoyed today's tournament and appreciated everyone sportsmanship.

Great arrangements! Nicely organized games. Thanks a lot, to TANA! Congrats winner and runner up teams.

Congratulations to both teams! You guys deserve it- Well played!! Thanks to all the organizers and folks who prepared food. Appreciate all of it!!

Great organized, we enjoyed a lot and food, and everything is well managed. Thanks much organized team TANA.

*Awards Presentation Ceremony*

https://drive.google.com/drive/folders/1mL7Zd-zz0uVMH9g747Oz-tjI7VDETV8z




SUPER LIGA




Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org





ROCKTOP


SUPER LIGA
Telugu Association of North America
Est. 1977


COPA RINCON PHILADELPHIA
Telugu Association of North America

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**

# TANA Harrisburg Tennis Doubles Tournament

TANA Harrisburg Tennis Doubles Tournament was concluded successfully on July 15th, 2022. A total of 16 teams registered for the tournament and battled out for the winner's trophy for over a month.

**Winners:**
Vaneet Kumar & Nikhil Khattar

**Runners:**
Kranthi Mula & Ravi Sikhle

**Third Position:**
Naveen Thokala & Pavan Thokala

Venkat Chimmili, TANA Harrisburg City Coordinator along with Vamsi Muppala coordinated the tournament and welcomed all the participants for the evening. TANA Mid-Atlantic RR, Sunil Koganti thanked all the teams for their support and explained the various activities conducted by TANA. The tournament was actively supported by Satish Chundru (TANA Foundation Libraries Co-ordinator) along with volunteers Muppa Venkat, Raju Gundala, Laksham Bellam, etc.

Thanks to TANA President Sri Anjaiah Chowdary Lavu and Sports Coordinator Shashank Yarlagadda for the support. Samba Ancha, Rama Cherukumalli, Naveen Thokala, Pavan Tokkala, Venkatrao Nelluri, KP Naidu, Bharath Katta, Rambabu Kavuri and others graced the awards ceremony. Thanks to the TANA Harrisburg Team for all the support and for making this tournament a grand success. Special thanks to our sponsors HPMG and Gifted Grabber for supporting the tournament.











Est. 1977
www.tana.org
తానా
Est. 1977
www.tana.org
తానా


Est. 1977
www.tana.org
తానా


Est. 1977
www.tana.org
తానా


Est. 1977
www.tana.org
తానా
Est. 1977
www.tana.org
తానా


Telugu Association of North America
Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
Est. 1977
www.tana.org
తానా
Est. 1977
www.tana.org
తానా




# వర్షం

* రాచకొండ విశ్వనాథశాస్త్రి

వర్షం దబాయించి జబర్దస్తీ చేస్తోంది. సాయం కాలం అవుతోంది. మబ్బుల వల్ల, మామూలు కంటే చీకటి ఎక్కువగా ఉంది. రోడ్డుపక్క కమ్మల పాక - టీ దుకాణంలో చీకటి చికాగ్గా ఉంది. అడివిపాలెం నుంచి వచ్చి తన దుకాణంలో చిక్కుకుపోయిన సిటీబాబుని ఉద్దేశించి, “మూఁడ్రోజులక్కాని ఒగ్గదీ ఒరసం,” అన్నాడు దుకాణం తాత. ఒగ్గితే సెవి కదపా ఇస్తానన్నాడు.





***తెలుగు సాహిత్యలోకంలో రావిశాస్త్రిగా ప్రసిద్ధులైన శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి పేరు తెలియనివారు ఉండరు అంటే అతిశయోక్తి కాదు. వంద కథలు, ఎనిమిదది పైగా నవలలు రచించారు. రావిశాస్త్రిలా రాయాలని తపనపడి అలా ప్రయత్నం చేసిన రచయితలు ఆయన తరువాతి తరంలో అనేకమంది మనకు కనపడతారు. ఇలా ఒక తరాన్ని శాసించిన ఆయన 30 జులై 1922న జన్మించి, 1993 నవంబర్ 10న మరణించారు. అల్పజీవి, సొమ్ములు పోనాయండి, రత్తాలు-రాంబాబు, రాజు-మహిషి, గోవు లొస్తున్నాయి జాగ్రత్త వంటి నవలలు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ పాఠకులని అలరిస్తూనే ఉన్నాయి. ఆరు సారా కథలులో ఆయన ఈ వ్యవస్థలోని లోపాలను, దాని దుర్మార్గాలను తనదైన ప్రత్యేక వ్యంగ్యశైలిలో చీల్చిచెండాడారు.***

***ఇవికాక వివిధ సందర్భాలలో వందకు పైగా వ్యాసాలు రచించారు. ఉత్తరాంధ్ర మాండలికంలో సాగే ఆయన రచనల టవల్ల ఆ ప్రాంత మాండలికం విశేషంగా ప్రాచుర్యం పొందింది. ఆయన రాసిన వర్షం, మామిడిచెట్టు, కార్నర్ సీటు, మంచిచెడ్డల్లో ఏ కథ, వెన్నెల వంటి కథలు రాయడంలో ఆయన శైలి అబ్బురపరుస్తుంది. ఆఖరుగా ఆయన రాసిన ఇల్లు నవల ఇటీవలే చైనా, రష్యా భాషల్లోకి అనువదించబడింది. వీటిని కేంద్ర సాహిత్య అకాడెమి ప్రచురించింది. తెలుగులో ఇలా అరుదైన గౌరవం దక్కిన ఏకైక రచయిత రాచకొండ విశ్వనాథశాస్త్రి. 1973లో ప్రత్యేగాత్మగారి దర్శకత్వంలో నిర్మించిన స్త్రీ సినిమాకి మాటలు రాశారు. ఆ తరువాత అటువైపు చూడలేదు.***

***ఇది ఆయన శతజయంతి సంవత్సరం. ఈ సందర్భంగా ఈ కథ తానాపత్రిక పాఠకులకు సమర్పిస్తున్నాం.***

బల్లమీద దిగులుబడి కూర్చుండిపోయేడు, సిటీబాబు అనబడే పురుషోత్తం.

"టేసన్‌కి కదు బాబు ఎళ్లాలన్నావు?"

ఆకాశం మెరుపుతో చీల్చుకొంది.

"అవును."

"అబ్బో! ఎక్కడ, రొండు కోసులుందే!"

పిడుగు పడ్డట్టుగా ఉరిమింది.

"ఏ౯వి౯టీ."

"రొండు కోసులుందయ్యా బాబూ! బొగ్గుల కోసం కుఱ్ఱోణ్ణి అక్కడికే తగిల్నాను. సదువుకోనేదు గాని నాకెరికే. రెండు కోసులుంది," అది రెండువేల మైళ్ల దూరం అన్నట్టుగా చెప్పాడు దుకాణం తాత.

"బస్సు దొరకదా?" అని హీనస్వరంతో అడిగాడు పురుషోత్తం.

"ఈ వరసంలో బస్సు రాగల్దా? ఎ౯రెటి నీకు-ఉత్తప్పుడే రాదు. మా కుఱ్ఱాడు నడిసే ఎళ్లాడు." పురుషోత్తానికి కొంచెం గాభరా వేసింది. అత్యవసర మైన పని మీద అతను కలకత్తా వెళ్లవలసి ఉంది. మూడురోజుల లోపల అక్కడికి వెళ్లాలీ అంటే మరో రెండు గంటల్లో అతను స్టేషన్ చేరుకోవాలి. బస్సు రాదట. బళ్లు కనిపించవు. వర్షం చూస్తే పెను ప్రళయంలా ఉంది.

"నేను కలకత్తా వెళ్లాలే."

"ఏ వూరు?"

"కలకత్తా"

"అబ్బో! శానాదూర౯వే అక్కడి కెళ్లాలా నువ్వు?"

"అవును"

"ఎళ్లలేవు"

చాలా ఖచ్చితంగా చెప్పాడు దుకాణం తాత. దిగులుపడి కూర్చుండిపోయాడు పురుషోత్తం. కత్తుల్లా మెరుపులు మెరుస్తున్నాయి. కొండలు బద్దలయినట్టు ఉరుములు ఉరుముతున్నాయి. శివాలెత్తి గాలి పరిగెడుతోంది. పగపట్టినట్టుగా వర్షం తెగ పడుతోంది.

చీకటి పట్టిన పాకలో, కొత్త పంట్లాం, కొత్త చొక్కా, కొత్త జోళ్లు బాగా కనిపిస్తున్నాయి. ఆ మూడూ పురుషోత్తం వేసుకున్నాడు. అతన్ని బాగా చూడాలీ అంటే దీపం వెలిగించి చూడాలి. అతను చక్కని వాడా? ఒప్పుకొనేవాళ్లు తక్కువ. అతని నడుం మాత్రం చక్కగా సన్నగా ఉంటుంది. అతను సింహమధ్య ముడే కాని సింహంలా ఉండడు. అతని పదిహేనో యేట, 'ఇరవయ్యేళ్లుండవా?' అని చాలామంది అనుకునేవారు. దుకాణం తాతని ఆ సమయంలో అడిగితే, 'నలభై దగ్గిరుండవా?' అని అడగ్గలడు. పురుషోత్తం పాతిక సంవత్సరాల క్రితం పుట్టాడన్న

సంగతి, ఆ పుట్టుక తెలిసినవాళ్లకి తప్ప మరొకరికి తెలియదు. అతను ఎదగని పడ్డలా ఉండిపోయాడు.


ఆ సమయంలో ఆ దుకాణంలో దూరేందుకు అతగాడు ఆ ముందురోజు బయల్దేరాడు. పయన మవడం కలకత్తాకనే పయనమయాడు. అంతలో అతని మేనమేమ గాలీధూళీలా వచ్చిపడ్డాడు. ఆ మేనమామ అందరికీ ఉచితంగా సలహాలివ్వగలడు. అవలీలగా పనులు పురమాయించగలడు. అతగాడు వచ్చిపడి, 'నీకు పెళ్లి కావాలనే సంగతి నీకేమైనా తెలుసా?' అని పురుషోత్తాన్ని ప్రశ్నించి టకాయించాడు. టకాయించి, 'వెళ్లు, వెళ్లు. మంచిది, వయసుది, డబ్బుది, అడివిపాలెంలో మున్సబు కూతురుంది. పిల్లని చూసేసి అలా కలకత్తా వెళ్లిపోవచ్చు. వెళ్లు వెళ్లు. వెళ్లి చూడు,' అని మేనల్లుణ్ణి వెంట తరిమాడు. దాన్తో చేతిలో పెద్ద సంచీ పట్టుకొని అడివిపాలెంలో బంధువులింట్లో ప్రత్యక్షమై సాయంకాలం మున్సబుగారింట్లో కొత్తబట్టల్తో పెళ్లికూతురి ముందు ప్రత్యక్షమయ్యాడు పురుషోత్తం. ఆ పిల్ల తన చూపుతో అతనికొక చిక్కుప్రశ్న వేసింది.

'మునసబు'గారిది పాతకాలపు పెంకుటిల్లు. లోపల వరండాలో చాపమీద కూర్చోబెట్టారు పెళ్లికుమార్తెని. ఆ పిల్ల మఠం వేసుకొని కూర్చుంది. పక్కనే వాకిట్లో తులసికోట పక్క దండెం మీద తెల్లచీర ఒకటి ఆరవేసి ఉంది. వాకిట్లో తోమిన ఇత్తడి గిన్నెలు తడితో మెరుస్తున్నాయి. ఇంటి వెనక మామిడిచెట్టొకటి చీకటిగా ఆకుపచ్చగా కనిపిస్తోంది. దానిపక్కనే కొబ్బరి చెట్టొకటి నిటారుగా ఎత్తుగా గంభీరంగా మామిడి చెట్టు కోసం ప్రాణాలివ్వడానికి సిద్ధంగా నిల్చొంది. అస్తమించడానికి తటపటాయిస్తూ దూరాన్న సూర్యుడు ఆకాశంలో అవతల గుమ్మం దగ్గర నిల్చున్నాడు. అంతలో గది తలుపులన్నీ గప్పున తెరచి ఆకాశమంతటా కుంకాన్నెవరో కుమ్మరించారు. అంతట చెట్టున మామిడి చిగుళ్లు, చెట్టున కొబ్బరి కొమ్మలు సంతోషంతో మూగనవ్వు నవ్వాయి. ఆరవేసిన తెల్లచీర వెలుగుని వరండా అంతటా ఎర్రగా గుప్పున వెదజల్లింది. మెరిసే ఇత్తడిగిన్నెలు రాగిరంగు కలుపుకొని బంగారంలా మెరిశాయి. తులసికోటలో తులసి మొక్క నర్తకిలా నిల్చొంది.

దీపపు వెలుగున దేవీ విగ్రహంలా కనిపిస్తోంది పెళ్లికూతురు. ఆమె తల కొంచెం దించి, రెప్పలు కొంచెం పైకెత్తి పురుషోత్తాన్ని నిదానంగా, పరిశీలనగా చూసింది. ఆమె కళ్లు విశాలంగా స్వచ్ఛమైన నీటితో నిండిన తటాకాల్లా ఉన్నాయి. మారుమూల కుగ్రామంలోనే ఉన్నప్పటికీ ఆ తటాకాలు మెరిసే చుక్కల్నీ, వెలిగే చంద్రుణ్ణీ, మండే సూర్యుణ్ణీ కూడా సుస్పష్టంగా చూడగలవు. అవి చాలా దూరం చూడగలవు.

ఏవేవో ప్రశ్నలు వేసి కూతురి చేత జవాబులు చెప్పిస్తోంది తల్లి. ఆ పిల్ల సన్నంగానే మాట్లాడుతోంది గాని, గుహలో మాట్లాడినట్టుగా గంభీరంగా మాట్లాడుతోంది. ఇంటర్వ్యూ ముగిశాక పురుషోత్తం లేచి నిల్చున్నప్పుడు, ఆమె చాప మీద కూర్చునే అతణ్ణి నిదానంగా మరోసారి బరువుగా రెప్పలు కొంచెం పైకి వంచి చూసింది. చూసి, నెమ్మదిగా నిల్చొని లోనికి వెళ్లిపోయింది. ఆమె చూపు అతన్లో ఏదో అలజడి పుట్టించింది. కాని అతనికేమీ సరిగా అర్థంకాలేదు.

మర్నాడు బంధువులింట్లో మధ్యాహ్నం భోజనం చేసి రెండెడ్ల బండి ఎక్కి రోడ్డు జంక్షన్‌కి బయల్దేరాడు.



మధ్యాహ్నం ఒంటిగంటయింది. మువ్వలు చప్పుడు చేస్తూ ఎడ్లు ముందుకి సాగాయి. దార్లోనే ఉన్న మున్సబుగారింటిని, బండి దాటుతుండగా ఆ అమ్మాయి ఎందుకోసమో వీధి నడవలోకి వచ్చి బండి చూచి ఇంటిలోకి వెళ్లిపోకుండా, అక్కడే ఆగి, గుమ్మాన్ని ఓ చేత్తో ఆనుకొని నిశ్చలంగా నిల్చొని అతణ్ణి నిశ్చలంగా చూసింది. బండి ముందుకి సాగిపోయింది. ఆమె దూరాన్న ఉండిపోయింది. కాని ఆ చూపు అతణ్ణి వెంట తరుముతోంది.

కొన్నాళ్ల క్రిందట పురుషోత్తం జబ్బుపడి ఆస్పత్రికి వెళ్లాడు. అప్పుడతను చాలా నీరసపడి చిక్కిపోయున్నాడు. ఆస్పత్రిలో డాక్టర్లు వెనక నుంచి ఓ నర్సు ముందుకొచ్చి, 'ఇలా రా,' అని అతణ్ణి తూకపు మెషీను దగ్గరికి తీసుకు వెళ్లింది. తీసుకువెడుతూ తనని ఆమె చూడ్డం అతను గమనించాడు. ఆమె చాలా లేతగా ఉంది. రోగుల బాధలకి బాగా అలవాటుపడిపోగా ఆమె ఇంకా అమానుషంగా తయారవలేదు. ఆమె కళ్లు చాలా చిన్నవి. ఆమె చూపులో అర్థం అతనికి తూకం మెషీను చూసేదాక బోధపడలేదు. దాన్ని చూశాక, 'ఓహో! ఈమె నా బరువెంతో అంచనా కడుతోంది,' అనుకున్నాడు. మెషీన్ మీంచి అతను దిగిన తరువాత ఆమె జాలిగా చూసి, హెచ్చరికగా నవ్వి, 'మరేం భయంలేదు. ధైర్యంగా ఉండు. నిమిషంలో నయమవుతుంది జబ్బు,' అని హుషారిచ్చింది. కృతజ్ఞత ఎలా తెలియజేయాలో తెలియక అతనప్పుడు కంటతడి పెట్టాడు. బండిలో కూర్చుని వెళుతుంటే ఆ లేత నర్సెందుకో గాని గుర్తుకొచ్చింది పురుషోత్తానికి.

దూరంలో నల్లకొండలు. ఇవతల కొబ్బరి తోటలు, ప్రక్కన పచ్చని చేలు, పైన తెల్లటి మేఘాల చాందినీ, అంతా అలా చూస్తోనే అతడు ఆలోచనలో పడిపోయాడు. నేను సరియైన బరువులేనా? అని ఓసారి అనుకున్నాడు. కాని అతనికేమీ సరిగా అర్థం కావడంలేదు. తడికర్రకి నిప్పంటనట్టుగా, అతని మనసు రాజుకోవడం లేదు. బండి తాజుగా వెళ్తోంది. 'ఓహోయ్? హోయ్, హోయ్' మంటూ బండివాడు ఎడ్లని ఆపేటప్పటికి త్రుళ్లిపడి, బండిలోంచి దిగేడు పురుషోత్తం. ఆ సమయంలో ఎక్కడో ఆకాశం దద్ద రిల్లింది. తోటల్లో గాలి గలగలమంది! రివ్వురివ్వు మంది. పురుషోత్తం ఆకాశంకేసి చూశాడు. తెల్ల మబ్బుల్ని గాలి తుడిచిపారేసింది. ఓ పక్క నల్ల మబ్బులు లావాలా, పెనుగడ్డలా పెల్లుబికి, వాహినిగా విజృంభించి ముందుకొస్తున్నాయి.



నాటురోడ్డూ, ట్రంకురోడ్డూ కలిసేచోట రోడ్డు ప్రక్క, అధికారిలా నిల్చున్న చింతచెట్టు ఈదురు గాలికి తల విసిరి ఆకాశాన్ని ఎదిరిస్తోంది. చెట్టు కింద కమ్మలపాక చలిగాలికి ముసలమ్మ వణికినట్టు వణుకుతోంది. అంతలోనే మబ్బులు ముంచుకొచ్చాయి. ఎండ వేడికి పలకమీద నీరు మాయమైనట్టు ఎండంతా కూడా చూస్తోండగా మాయమయింది. పొలాల మీద మబ్బుల నీడ ప్రవాహంలా పరిగెట్టింది.

బండివాడు గాలినీ ధూళినీ బూతులు తిడుతూ బండిని మళ్లించి మొత్తాల మీదికి చెంగున ఎగిరాడు. ధూళిని చీలుస్తూ ఎడ్లు దౌడు తీశాయి. పురుషోత్తం, ఎదురుగా ఉన్న కమ్మలపాకలోకి దూరేసరికి వర్షం దడదడలాడుతూ దిగింది. జోరుగా వీస్తోన్న గాలి మరి కొంత జోరు చేసేసరికి, ప్రవాహం ఒక్కసారిగా పల్లానికి దిగినట్టు, వర్షపుధార పాకని ముంచేసి హోరుమంటూ ముందుకి పోయింది.

కమ్మలపాక 'టీ' దుకాణంలో బల్లమీద గంట పైనుంచీ కూర్చున్నాడు పురుషోత్తం. 'టీ' బల్ల మీద గళాసులు పనిలేక పడున్నాయి. కెటిల్ వంటి దొకటి పొయ్యిమీద పడుకుంది. పొయ్యిలో నిప్పు చల్లబడి పోతోంది. దుకాణం అంతా తీరుబాటుగా ఉంది.

టీ చెయ్యడం తన పనికానట్టుగా ముక్కాలి పీట మీద ముసలిపిల్లిలా కూర్చున్న దుకాణం తాత, ఆరిపోయిన చుట్టని రెండు పీల్చులు పీల్చి, అంటించకుండా దాన్ని టీ బల్లమీద పెట్టి, "ఏ ఊరు బాబూ మనిది?" అని పురుషోత్తాన్ని మొదటిప్రశ్నగా అడిగాడు. తరువాత వరుసగా, నెమ్మదిగా- కమ్మల చూరు నుంచి వానజల్లుకి ఒకటొకటిగా నీటిబొట్లు తాజుగా కిందికి దిగినట్టు ప్రశ్నల్ని వరసగా దింపడం ప్రారంభించాడు. జవాబివ్వకపోతే ఏం కొంప మునిగి పోతుందో అన్నట్టు వాటన్నింటికీ పురుషోత్తం జవాబిస్తున్నాడు.

అన్నీ తెలుసుకుని ఆఖరికి, నువ్వు వెళ్లదల్చు కున్న చోటికి వెళ్లలేవు అని ఖచ్చితంగా పురుషోత్తంతో చెప్పేసి అందు గురించి సంతృప్తిపడి నవ్వుకున్నాడు దుకాణం తాత.

పైన వర్షం జోరు చేస్తోంది. గాలి గీఁకొడుతోంది. ఆకాశాన్ని మెరుపులు చీలుస్తున్నాయి. ఉరుములు బద్దలు కొడుతున్నాయి. కొండలన్నీ వాన తాకిడికి మొండికెత్తి నిల్చున్నాయి. చెట్లన్నీ తిరగబడు తున్నాయి. దుకాణంలో పొయ్యిలో నిప్పుకి గాలి అందడంలేదు. మీద నుంచి కురిసే నీరు మాత్రం కెటిల్ మీంచి జారి నిప్పుల్లో ఇంకుతోంది.

నవ్విన నవ్వుని మాసిన గడ్డంలో మాయంచేసి, "బొగ్గులకెళ్లాడు. కుర్రోడింకా రానేదు బాబూ. ఎక్కడుండి పోనాడో ఏటో," అన్నాడు దుకాణం తాత.

"అయితే బస్సు రాదంటావా?" అన్నాడు పురుషోత్తం.

"ఆ మాటకొస్తే రెయిల్‌గాడీనే రాదు. ముండ మోపి బస్సు నెక్కేంటి!?" అని, ప్రపంచమంతా ఆ విధంగా వర్షం వల్ల స్తంభించిపోయినందుకు హర్షం వెలిబుచ్చాడు దుకాణం తాత.

గాలికీ వానకీ పాక మీద పాములు జారినట్టుగా చప్పుడౌతోంది. ట్రెయిన్ రావడానికి పూర్తిగా రెండు గంటలైనా వ్యవధి లేదు.

"పెందలకాడే బయలెల్లి నడిచేసినా అందే ద్దువు. మరింకిప్పుడీల్లేదు. ఏళ్లూ ఊళ్లూ ఏకవేఁ మరింక."

నడిచి వెళ్లడానికి వీలుపడనందుక్కూడా హర్షం వెలిబుచ్చాడు దుకాణం తాత.

బాధింపబడుతూ అలానే కూర్చున్నాడు పురుషోత్తం. బొగ్గుల కోసం పయనమైన కొడకడింకా రానేదని దుకాణం తాత విసుక్కుంటున్నాడు. పాకంతా తడిసి ముద్దయింది. చలి హెచ్చూ, చలిగాలి జోరూ అయాయి. పైన వర్షం పడుతోంది.

"పడకేటి చేస్ది బాబూ? దాని టయాం అది."

ట్రెయిన్ రాడానికి రెండు గంటలైనా వ్యవధి లేదు. రెండు కోసుల దూరం అలానే ఉండిపో యింది. బస్సు ఎక్కడో ఆగిపోయింది. ఆకాశం విరు చుకుపడిపోతోంది. పురుషోత్తం లేచి నిల్చున్నాడు.

"నరమానవుడన్న వోడు బైట అడుగెట్టడాని కీల్లేదు." రెస్టు లేనివాళ్లా పురుషోత్తం అటూ ఇటూ తిరిగాడు పనిలేక గింజుకున్న వాళ్లా గింజుకున్నాడు.

"అగ్గుందా బాబూ?"

"లేదు."

"ఉండదనే అనుకున్నాన్లే. నీట్లో అగ్గి పుట్టిం చాలగాని, మరి దొరకదు. ఈడు జూస్తే ఇంకా రానేదు. ఎక్కడ చిక్కడిపోనాడో ఏటో? గేటు కాణ్నుంచి బొగ్గులు పట్టుకొస్తానని పారెల్లాడు బాబూ! కుర్రోడేగానీ శండసేసనమ్ముండకొడుకులే! ఒరసవేఁ నన్నమాటేటి దిమదిమలాడుతూ ఏనుగులు దిగేసినా నెక్కసెయ్యడు."


కుర్రవాడు వెళ్లడం, బొగ్గులు తేవడం, ఏనుగులు దిగడం, వీటి గురించి వినడం లేదు పురుషోత్తం. చుట్టూ పాకంతా బందిఖానాలా అవుపి స్తోందతనికి. ఇనపూచలు దిగ్గొడుతున్నట్టుగా వర్ష ధారలు చుట్టూ దిగుతున్నాయి. అతను ఆలోచన లతో ఉక్కిరిబిక్కిరవుతున్నాడు. పరిస్థితులకి చిరాకు పడిపోతున్నాడు.

వెళ్లు వెళ్లంటే వెళ్లిపోయి వచ్చాడు తను. ముందు కలకత్తానే వెళ్లి అక్కడి పరిస్థితులు చూసుకొని ఆ తరువాతే వచ్చి పెళ్లికూతుర్ని చూడవలసింది. ఎప్పుడూ ఇలాగే అవుతోంది. ఆ పిల్ల కరెక్టుగానే ఆచూకీ కట్టినట్టుంది. ఛ! తనెప్పుడూ ఇంతే. కలకత్తా రావాలిస్మా అన్నారు. ఒస్తున్నాన్నాడు. అడివిపాలెం ఫో అన్నాడు మాఁమ, పోతున్నానన్నాడు. చిన్నప్పటి నుంచీ కూడా ఇంతే. చదువుకోకపోతే చెడిపోతావు చదువుకో అన్నారు, చదువుకుంటానన్నాడు. బుద్ధిగా ఉండకపోతే బాగుడవుస్మీ అన్నారు, బుద్ధిగా ఉంటానని లెంపలు వేసుకున్నాడు. మజాలేని వెధవలు మంచిగానే ఉంటారు మరి అన్నాడొక స్నేహితుడు. అవునవునని తను ఒప్పుకున్నాడు. ఇలాగే అన్నీను. ఈత రాకుండా నీట్లోకి దిగేవు జాగ్రత్త! ‘దిగను.’ దీపం లేకుండా చీకట్లో నడిచేవు జాగ్రత్త, ‘నడవను.’ చక్కని రాజమార్గాలుండగా సందులంట తిరిగేవు జాగ్రత్త! ‘వెళ్లను.’ అన్యాయం, అధర్మం! నీకేలదంతా? నీ పని నువ్వు చూసుకో లేకపోతే తన్నులు తగిలేను జాగ్రత్త! ‘అదంతా నాకెందుకు?! ఆ తన్నులు నాకెందుకు? నా పని నే చూసుకుంటాను.’ టైఫాయిడ్, న్యుమోనియా, మరేదో మరేదో ఏదన్నా ఒస్తుంది వర్షంలో చొరబడేవు జాగ్రత్త! ‘చొరబణ్నే, ఇక్కడే ఉంటాను.’

తుళ్లిపడ్డాడు పురుషోత్తం. మరైతే కలకత్తా వెళ్లడం ఎలా? గంటన్నర కంటే మరింక టైము లేదు. ఏం చెయ్యడానికీ పాలుపోక పురుషోత్తం మళ్లీ బల్ల మీద కూర్చోబోతూ ఉండగా దుకాణం తాత చూరు కింద నుంచి రోడ్డువైపు చూసి, “ఆ! ఆడొస్తనుడు హదగదీ! రేసుకుక్కే! పార్రా! పార్రా!” అని ఉత్సాహంతో కేకలు వేసేడు. పురుషోత్తం కూడా వంగోని, చూరు కింద నుంచి చూశాడు.

ఎదురుగా తిన్నగా దూరానికీ కనిపిస్తోంది రోడ్డు. రెండు పక్కలా ఉన్న చెట్లు సిపాయిల్లా నిల్చొని అలజడి చేస్తున్నాయి. రోడ్డంతా నీటితో ఏటికాలవలా ఉంది. అందుమీద ఆరని నిప్పుతునకలా, నీటిమీద బోటులా, చెట్లని చీల్చుకొని బాట వేసుకొని వస్తున్నట్టుగా ఓ కుర్రవాడు భుజాన మూట వేసుకొని పరిగెట్టుకొని కొటక్కొస్తున్నాడు.

కుర్రవాడికి హుషారిచ్చి తరువాత దుకాణం




తాత బుగ్గలు పూరించి పొయ్యి ఊది, "ఆరిపోనా దనుకున్నాను. అగ్గుందిరా బాబూ," అని ఇంకా జోరుగా ఊదడం ప్రారంభించాడు.

కుర్రవాడు పరిగెట్టి పరిగెట్టి పాకలోకి ఒక్కసారిగా విరుచుకుపడ్డాడు. "ఒచ్చీసినాన్తాతా," అని వచ్చీరావడంతో కేకవేసి, మూట నుండి భుజాన్ని సుళువుగా తప్పించి, బొగ్గుమూటని చక్కున కిందకి విసిరాడు. కుర్రవాడికి పన్నెండేళ్లకి మించి ఉండదు వయసు. సరిగ్గా రేచుకుక్కలాగే ఉన్నాడు. అర నిమిషంలో జుట్టు నుంచి నీటిని నొక్కేసి, బట్టల్నించి నీటిని పిండేసి ఆ పాకలో పొడిగా గెంతులు వేశాడు.

"ఒరసంలో దార్లో సత్తే ఏటిజేద్దువురా మనవడా," అన్నాడు దుకాణం తాత బొగ్గుల మూట విప్పుతూ. మూట విప్పగానే రాక్షసి బొగ్గులు నిగనిగ మెరిశాయి.

"ఒరసవా! మనసంగత్తెల్దేటి తాతా? ఒరసాన్ని సంపిడిసి పెడతాడీ పోతురాజు," అని మూడు లోకాలు ఏలేవాళ్లా జవాబుచెప్పి, పొయ్యి విసరడానికి విర్రవీగుతూ వెళ్లాడు కుర్రవాడు.

ఆ పాకలో పాదుకుపోయినట్టుగా నిశ్చలుడై నిల్చుండిపోయేడు పురుషోత్తం. ఆకాశం ఒక్కసారిగా గప్పున మెరిసింది. అంతవరకూ పురుషోత్తాన్ని వెంట తరిమిన పెళ్లికుమార్తె చూపు ఆ క్షణంలో అతని ముందుకొచ్చి మూర్తీభవించి నిల్చొంది. ఆమె చూసిన చూపు, ఆనాటి నర్సు నవ్విన లేనవ్వు, చిగిర్చిన మామిడిమొక్క, ఎగిసిన కొబ్బరిచెట్టు, ఈదురుగాలి, హోరున వర్షం, నీటిలో నిప్పు, మనిషిలో జ్వాల- అన్నీ అతనికి అర్థమయాయి. అర్థయుక్తంగా, స్పష్టంగా తెరమీద కథలా అతనికంతా బోధపడింది. అంతా చూస్తూ అతనలా నిల్చుండిపోయాడు.




పైన వర్షపుధారలు స్తంభించినట్టుగా అలానే ఉండిపోయేయా అన్నట్టుగా అనిపిస్తోంది. ఆకాశం ఇంకా దట్టంగా మూసుకొంటోందేగాని పల్చబట్టం లేదు. గుర్రాల్ని కట్టుకొని ఝూంమ్మని అన్నింటినీ తొక్కుకుబోతోంది ఈదురుగాలి. మెరుపులు పిడుగులయి, మబ్బులుకమ్మినకొద్దీ పాకలో చీకటి చిక్కనవుతోంది.

పొయ్యి విసురుతూన్న కుర్రవాడు ఇనుంలా ఎర్రగా మెరుస్తున్నాడు.

కొద్దిసేపయ్యింది.

అటూ ఇటూ హడావిడిగా తిరుగుతూన్న దుకాణం తాత ఏదో గుర్తుకొచ్చినట్టుగా టక్కున ఆగి, కళ్లు చిట్లించి, అటూ ఇటూ చూసి, మనవణ్ణి "పోతురాజురే," అని పిల్చి "ఇప్పుడిక్కడున్నాడు! చిట్టిబాబెక్కడికి పోనాడ్రా?" అని ఆశ్చర్యపడుతూ, చిట్టిబాబుని ఎన్నెమ్మకాని ఎత్తుకుపోయిందా?! అన్నట్టుగా అడిగాడు.

"అడుగో," అన్నాడు పోతురాజు.

"ఏడీ?"

"అడుగడుగడుగో," అని రోడ్డువైపు చూపించాడు పోతురాజు.

"ఏటి?! పప్పుముద్దలా సతికిలబడిపోనాడు. ఒరసం ఒగ్గనట్టు పాకొగ్గడనుకున్నాన్రొరె. ఆ! ఆ! కదిల్నాడే!" అంటూ మోకాళ్లు వంచి వీపు విరిచి చూర్లోంచి పైకి చూశాడు దుకాణం తాత.

మసక చీకట్లో తిన్నగా, ఈదురుగాలి కెదురుగా, వర్షాన్ని సరుకు చేయకుండా, తెరల్ని ఛేదించుకుంటూ, చకచకా ముందుకు వెళుతున్నాడు పురుషోత్తం.

అతణ్ణి చూసి తల పంకించి, హసించి "సెబాసో," అని మెచ్చుకున్నాడు దుకాణం తాత.

*ఆంధ్రపత్రిక, 27 మే 1959*

కవిత



# అలా...

## లక్ష్మి కందిమళ్ల

అలా కొద్దిగా
గాలి వీచి
సన్నని ధ్వని
అప్పుడే హాయిగా
ఒక పరిమళం
ఆ రాత్రి
ఒక మంచి మాటవుతూ
నిన్ను వెలిగిస్తూ
ఆ పూట
అలా పువ్వైపోతూ

ఆ రాత్రంతా
మరువపు మాటలు
అలా అలా
అల్లుకున్న తీగలా
నెమ్మదిగా
అలసట తీరి
ఆ రాత్రి
సన్నని గొంతుతో మాటలు
సరిగ్గా
అప్పుడు
చినుకు సంబరం

మట్టి వాసన
భూమి
దాహం తీరుతున్నట్టుగా...
ఆ రాత్రి


ఇక,
ఉదయం లేచేసరికి
ఇల్లంతా
తూనీగలు తిరిగిన గుర్తులు
మరి ప్రేమై

నువ్వు ఎప్పటికీ
వాటిని మరచిపోలేవు కదూ
అంటూ, ఆ గుర్తులను
అబ్బురంగా
తాకుతూ అడుగుతావు
ఊ... అని మెల్లగా
చెబుతూ తను

ఇక, ఒక స్మృతి
ధూపపు పొగలా
కమ్ముకుంటూ...
అలా...



లక్ష్మి కందిమళ్లకు చిన్నప్పటి నుంచి చదవడం అన్నది ఎక్కువ ఇష్టం. అలాగే రాయడం అన్నది కూడా ఇష్టంగా మొదలుపెట్టారు. రెప్పచాటు రాగం (సెప్టెంబర్ 2019), కొంతదూరం వచ్చాక (మే, 2021) కవితా సంపుటాలు వెలువరించారు. దాదాపు పది కథలు దాకా  రాశారు. నివాసం కర్నూలు.




# ఏవో..... కొన్ని గుర్తొస్తున్నాయి

## వంశీ

## అన్వేషణ 1

తిరిగి మర్నాడు పొద్దుట ఫ్లైట్ లో మద్రాసొచ్చేసేక, సుబ్బరాయ నగర్లో ఉన్న ఆ కామినేని ప్రసాద్‌గారి ఆఫీస్‌కెళ్లడం మొదలెట్టిన నేను, 'ఎట్టి పరిస్థితుల్లోనూ సితార లాంటి కథని మళ్లీ రాయకూడదు,' అనేసి ఒట్టేసుకున్నాను.

పొద్దున్నే ఇంట్లోంచి బయల్దేరతా ఇటాలియన్ మ్యూజిక్ కంపోజర్ ఇన్నియో మొర్రికోనీ చేసిన గుడ్ బాడ్ అండ్ అగ్లీ, ఒన్స్ అపానె టైమ్ ఇన్‌వెస్ట్‌లాంటి సిన్మా మ్యూజిక్ ట్రాక్స్ క్యాసెట్లు తెచ్చుకు వింటున్నాను.

పక్క రూమ్‌లో కూర్చున్న ప్రసాద్‌గారు వైజాగ్ నించొచ్చిన ఫ్రెండ్స్, ఈ సిన్మా పార్ట్‌నర్స్ చిన్నీ, చందు లాంటోళ్లతో పేకాడుకుంటా నేను కథ ఎప్పుడు చెప్తానా అని ఎదురుచూస్తున్నారు.

ఆ వేళ మధ్యాహ్నం వచ్చిన ఎమ్వీ రఘు నేను వింటున్న మ్యూజిక్కులు చూసి, "మెరుపుదాడి సినిమాకి భలే కౌబోయ్ మ్యూజిక్ ఇచ్చేరు ఇళయ రాజా. ఏదన్నా కౌబోయ్ సినిమా కథగానీ ఆలోచిస్తున్నావా?" అన్నాడు.

లేదంటా నవ్వేను.

"ఇదే మొర్రికోనీ చేసిన కేట్ ఓ నైన్ టెయిల్స్ లో మ్యూజిక్ విన్నావా? అసలా సినిమా చూసేవా? డారియో అర్జెంటో చాలా గొప్ప ఇటాలియన్ డైరెక్టరు," అంటా చెప్తుంటే ఈసారి నాకు చిన్నప్పట్నుంచీ ఇష్టమైన సస్పెన్స్ కథ చేస్తే? అనిపించింది.

అలా అనుకుంటానే ఆ మర్నాడు నేను కూర్చుంటున్న గదిలోకొచ్చిన ప్రొడ్యూసర్‌గారితో మేనేజర్ని ఫిలిం ఛాంబర్‌కి పంపి, "అన్వేషణ అన్న టైటిల్ రిజిస్టర్ చేయించండి," అన్నాను.

"కథ చెప్పకుండా టైటిల్ అంటారేంటీ? పూర్వం విఠలాచార్యగారు టైటిల్ అనుకుని దానికి తగ్గట్టు కథ ఆలోచించేవారంట. మీరూ ఆ టైపులో వెళ్తున్నారా ఏంటీ?" అన్నారు.

నవ్విన నేను, "ముందు టైటిల్ సంగతి

చూడండి," అంటా ఆయన్ని పంపాక, కన్నడ సినిమా అపరిచితలాగ అడవి బ్యాక్‌డ్రాప్‌లో సస్పెన్స్ కథ ఆలోచిద్దాం అనుకోడం మొదలెట్టిన నా గజిబిజి మనసులో ఆ మధ్య ఫోన్లో గ్లామర్ క్యారెక్టర్ అంటూ మాట్లాడిన భానుప్రియ మాటలు గుర్తుకొస్తున్నాయి. ఆ ఇన్నియో మొరిక్కానీ చేసిన కొన్ని మ్యూజిక్ బిట్స్‌లో పక్షుల అరుపులు వినిపిస్తుంటే ఆర్నితాలజిస్ట్ సలీమ్ ఆలీ గుర్తుకొస్తున్నాడు.

ఒక నిబంధన లేకుండా వెళ్తా వస్తున్న వాహనాల్లాగ మనసు నిండా ఒకటే ట్రాఫిక్.

అలా కిందా మీదా పడ్తుంటే గదిలోకొచ్చిన ప్రొడ్యూసర్‌గారు, "మీరు చెప్పిన టైటిల్ అట్లూరి తులసీదాస్‌గారు ఆల్రెడీ రిజిస్టర్ చేసుకున్నారంట. మనం అడిగితే ఇస్తామన్నారు," అనేసెళ్లిపోతుంటే ఆయన్నాపి, "పక్షుల అరుపుల్లో పక్షుల సంగీత స్వరాల్ని అన్వేషించడానికి ఒక అడవిలోకొస్తుంది హీరోయిన్. జీన్స్ పాంట్లూ, స్లీవ్‌లెస్ బనియన్లూ వేసుకుని డీప్ ఫారెస్ట్‌లో ఏ భయం, సాయం లేకుండా కలతిరిగే ఆ అమ్మాయి వెనకాల కొన్ని నీడలు ఫాలో అవుతుంటాయి ఇదో మర్డర్ మిస్టరీ," అంటా ఆగేను.

"తర్వాత?" అన్నారు కామినేని ప్రసాద్‌గారు.

"తర్వాతేంటో నాకే తెలీని నేను... మొన్న తీసిన సితారకంటే చాలా కాంట్రాస్ట్‌గా లేదూ ఈ బిగినింగూ?" అన్నాను.

"చాలా... మొత్తం కథ ఎప్పుడిందామా అనుంది," అన్నారు.

మధ్యాహ్నం వచ్చిన రఘుకి ఇదే చెబితే కళ్లు మూసుకు విన్నాకా, "బాగుంది. నా కెరీర్‌కిదో గొప్ప టర్నింగ్ పాయింట్ వంశీ," అంటా ఆగి మొన్న చెప్పిన ఆ కేట్ ఓ నైన్ టెయిల్స్‌లో ఆ సబ్జెక్టివ్ కెమెరా ఒక క్యారెక్టరు. చివరిదాకా కెమెరాతప్ప, మనిషి కనిపించడు. "అదేమన్నా వర్కవుటయితే ఈ కథలో వాడు," అనేసెళ్లిపోతుంటే అతన్ని క్రాస్ చేసుకుంటూ వచ్చిన ప్రొడ్యూసర్ ప్రసాద్‌గారు, "మనకి మ్యూజిక్ ఇళయరాజాగారే కదా?" అన్నారు.

"ఔను."

"ఆయన చాలా బిజీ. దొరకడం కష్టం అంటన్నారు మా ఫ్రెండ్స్."

"అది నేను చూసుకుంటాను ప్రసాదుగారూ," అంటే వెళ్లిపోయి సాయంత్రం మళ్లీ వచ్చిన ప్రసాద్‌గారు, "హీరో ఎలాంటివాడుండాలంటారు?" అన్నారు.

"రెగ్యులర్ హీరోలు గాకుండా కొత్తగా గమ్మత్తుగా ఉన్నోడైతే బాగుంటుందండీ," అన్నాను.

"గమ్మత్తు అంటే అతనికి మార్కెట్టుండాలి గదా..." అన్నాడు చెందూగారు.


"ఉండాలి కరెక్టే. సీతాకోకచిలక హీరో మురళీ... అదేనండీ కార్తీక్ ఎలాగుంటాడు?" అన్నాను.

"బాగుంటాడు... బాగుంటాడు," అంటా వెళ్లిపోయినాయన మర్నాడు మధ్యాహ్నం నా దగ్గరకొచ్చి, "ఆ కార్తీక్ మేకప్‌మెన్ పద్మనాభన్. డేట్లు చూసేది అతనేనంట. తొందర్లోనే దొరికేసేలా ఉన్నాయి మనకి," అన్నారు.

ఇక కథమీద పడాలి అనుకుంటా ఆలోచిస్తున్న నాలో షేపవుతా వస్తుందది. ఆఫీసుకొస్తున్న రైటర్సెవరూ ఈ కథని డెవలప్ చేసేలాగనిపించటంలేదు.

ఇలాంటి స్క్రిప్టులకి ఇంకో రైటర్ మ్యాచ్ కాడేమో అనుకుంటూ కామినేని ప్రసాద్‌గారి దగ్గర కెళ్లిన నేను ఎక్కడికన్నా బైటికెళ్దామా?" అన్నాను.

"కథమీద పని చెయ్యాడానికేగదా! మళ్లీ మా బందరెళ్దామా?" అన్నారు.





"మీ బందరొద్దు... మా అరకు వెళ్దాం," అన్నాను.

"అరకు మీదేకాదు మాదికూడా," అంటా వెళ్లి పోగ్రాం ఆలోచించడం మొదలెట్టేరు.

❇

చిన్నప్పట్నుంచీ చూస్తూనే ఉన్న లేడీవేనిషెస్, సైకో, బీస్ సాల్‌బాద్ మళ్లీ చూసేను. రెడ్ డాన్, సబుర్‌బియా, థర్టీన్త్ ఫ్రైడే, ఏంజెల్, ఫిలడెల్ఫియా ఎక్స్‌పర్‌మెంట్ ఇలాగా కొన్ని చూసినవీ, కొన్ని చూడనివీ మళ్లీ చూస్తున్నాను. వై. విజయ పులుసు క్యారెక్టరు, మహేంద్రన్‌గారి తమిళ సినిమాలూ, బాలూ మహేంద్ర అన్ని రంగులూ నింపేసే బ్లాకండ్ వైట్ సినిమాలు, రిత్విక్ ఘటక్ సినిమాలు ఒకటేంటీ రెండేంటీ ఇలా చూస్తూ వుండగా మధ్యమధ్యలో వస్తున్న రఘు, ఇంకొన్ని సినిమాలు చెప్తున్నాడు. ఆ మధ్య ఇది పెళ్లంటారా? అన్న చిరంజీవి, రాధికల సినిమా తీసిన విజయభాస్కర్‌రెడ్డి నా దగ్గరకొస్తే, "ఇక్కడ మనుషుల్లేరు భాస్కర్! ఈ ప్రొడక్షన్ కాస్త చూసిపెడతావా?" అన్నాను.

నవ్విన భాస్కర్, "నన్నే ఎందుకు చూడమంట న్నావ్?" అన్నాడు.

"ఈ సినిమా తీసే లొకేషన్ నీకు బాగా తెల్సు గాబట్టి."

"లొకేషన్ ఎక్కడ?"

"తలకోన ఫారెస్ట్."

"అలాగా," అంటాఆ మర్నాటినుంచీ ఆఫీసుకి రావడం మొదలెట్టాడా విజయభాస్కర్‌రెడ్డి. అతనితో మాట్లాడుతుండగా కుర్చీ మా మధ్యకు లాక్కుని కూర్చున్న ప్రసాద్‌గారికి పరిచయం చేస్తే నవ్వేసి నాయన, "భాస్కర్‌గారు నాకెందుకు తెలీదూ? ఒరియాలో కూడా తీశసేరుగదా సినిమాలూ?" అన్నారు.

ఆ మధ్యాహ్నం ఆఫీసుకొచ్చిన స్టిల్స్ సత్య నారాయణ, ఈ భాస్కరూ మంచి ఫ్రెండ్స్. వాళ్లిద్దరూ తెగ మాటాడేసుకుంటుంటే, "రేపే మన అరకు ప్రయాణం," అంటా మళ్లీ వచ్చేరు ప్రసాద్‌గారు.

❇

గోదావరి తర్వాత నాకిష్టమైన ఆ అరకు ఘాట్ ఎక్కుతుంటే అనుభూతుల మీద అనుభూతులు. త్రైడ అనే ఆ చిన్ని గిరిజన గ్రామం దగ్గర కారాపమని దిగేసిన నేను ఆ దారికి కిందున్న ఆ చిన్న రైల్వేస్టేషన్లో కెళ్లేను. అడవి నడిమధ్యలో ఉన్న ఆ స్టేషన్లో కల తిరుగుతున్న నన్ను చిత్రంగా చూస్తున్నారా స్టేషన్ మేస్టర్‌గారు.

నా కథలో నాయిక హేమ, హార్మోనియం పెట్టీ, టేప్ రికార్డరూ క్యాసెట్లులాంటి సామాన్లతో అరణ్యం మధ్యలో రైలు దిగే సీను అక్కడ అనుకున్నాక పైనున్న కారెక్కేను.

సాయంత్రానికి అరకులోయలో దిగిన మేం చెక్కతో కట్టి ఎరుపు పచ్చరంగులు వేసిన ఆ ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో దిగేం. అదేంటో నా టేస్టు... అప్పట్నుంచీ ఇప్పటిదాకా ఆ లోయలో నాకిష్టమైంది ఆ గెస్ట్‌హౌస్ అదొక్కటే.

నాకో రూము ఇచ్చేసి దాని పక్కరూములో వాళ్ల సామాన్లు సర్దుతున్న నిర్మాతగారి బేచ్ రెస్టనేది తీసు కోకుండా ఆడుకుంటున్నారు పేకాట. వాళ్లల్లో వైజాగ్ మనిషైన చిన్నీగారికి ఈ లోయలో తెల్సిన వంటోడితో రకరకాల వంటలు చేయిస్తున్నారు. అన్నీ నాన్ వెజిటే రియన్‌వే. ఫారెస్ట్ డిపార్ట్‌మెంటువాళ్లు ఆ ఉడెన్ గెస్ట్ హౌస్ చుట్టూ తయారుచేసిన ఆర్టిఫిషియల్ ఫారెస్ట్ లో తిరుగుతా, మధ్య మధ్యలో మంచుపొగలతో నిండిన లోయలోకెళ్లొస్తూ రాసుకుంటున్న అన్వేషణ కథ కాయితాల్ని ఒక పచ్చరంగు ఫైల్లో పెడ్తున్నాను.

వారం పదిరోజులకి కథ పూర్తికావచ్చింది. ఈలోగా ఇళయరాజా డైరీ చూసే మ్యూజిక్ ఇన్‌ఛార్జ్ కళ్యాణానికి ఫోన్ చేస్తే, "వచ్చేవారం మధురైలో మీ సినిమా మ్యూజిక్ కంపోజింగ్ సామీ," అన్నాడు.

ఆనందంతో ఎగిరి గంతులేస్తుంటే ఏవయిం దన్నారు నిర్మాతలు.

ఏవయిందో చెప్పేను.

అంతే! పరమానందంగా ఫుల్ బాటిల్ ఓపెన్ చేసేస్తున్న వాళ్ల దగ్గరకెళ్లి, "రేపు మనం బయల్దేరాలి," అంటా అప్పుడే బట్టలు సర్దుకోడం మొదలెట్టేసిన నేను స్క్రిప్టు ఫైలు చేసిన ఆ పచ్చఫైలు జాగ్రత్తగా పెట్టు కున్నాను నా బ్యాగ్‌లో.

'అసలే గొప్ప మ్యూజిక్ చేసే ఆ ఇళయరాజా గారితో చాలా గొప్ప మ్యూజిక్ చేయించుకోవాలి అన్వేషణకి,' అనుకుంటున్న నా ఆలోచనలు ఎక్క డెక్కడికో పోతున్నాయి. ఏంటేంటో... ఎన్నెన్నో జ్ఞాపకాలు.

నేను అంటీముట్టనట్టు ఉంటాననీ, ఒంటరి తనాన్ని తాగి ఉన్మత్తుడ్నయ్యాననీ మాలో కొంతమంది అంటుంటారు.

"అతను అడవిలో చెట్లతో సమావేశం అవుతాడు కాని, మనుషుల్తో కాడు... కొండశిఖరాల మీద ఒంటరిగా కూర్చుని మన నగరాన్ని చిన్నచూపు చూస్తుంటాడు," అని మీరన్నారు.

'అపరిచితుడా.. అపరిచితుడా... అందరాని శిఖరాల ప్రేమికుడా! గద్దలు తమ గూళ్లు కట్టుకునే ఎత్తులో ఉంటావెందుకూ...' గుర్తొస్తున్న ఖలీల్ జిబ్రాన్ కవిత్వం. అడుగులు సరిగా పడ్డంలేదు. మాటలు మరి రాటంలేదు.

*

మ్యూజిక్ కంపోజింగ్‌కి రాజాగారితోపాటు మధురై ప్రయాణం చేస్తుంటే కదిలే రైల్లోనే ఆ తెల్లవారుఝామున పాటొకటి కంపోజైపోయింది.

మధురైలో ఉన్న తమిళనాడు టూరిజంవాళ్ల హోటల్లో దిగిన కాస్సేపటికే తయారైపోయిన ఇళయ రాజా నన్ను రమ్మంటా కబురు.

ఆయనకి కథ చెప్పడానికి బ్యాగ్‌లో భద్రంగా దాచిన ఆ గ్రీన్ ఫైల్ తీస్తే అది నా స్క్రిప్ట్ కాదు. ఆ గెస్ట్ హౌస్‌కి సంబంధించిన ఏవో రికార్డ్స్ కాయితాలు. అయితే నేను రాసిన కథలో దృశ్యాన్ని ఆ లోయలో మర్చిపోయొచ్చేశానా?

నా రూమ్‌లోకొచ్చిన ఆ కళ్యాణం, "రాజాగారు హార్మోనియం పెట్టెముందు కూర్చున్నారు వంశీ. నీకోసం వెయిటింగక్కడ," అంటున్నాడు.

రాసుకున్న కథలో సీన్సు సాంగ్ సిట్యువేషన్స్ ఏమీ గుర్తు రావడంలేదు ఎలాగిప్పుడూ? పడతా లేస్తా ఆయన దగ్గరకెళ్లి గుర్తుకొచ్చినవీ, అప్పటికప్పుడని పించినవీ, కంగారు కంగారుగా నోటికొచ్చినవి చెప్పేసేను.

"స్వరాలు పక్షుల అరుపుల్లోనే కాదు, మనుషుల ఏడుపుల్లోనూ, చంటిపిల్లల అరుపుల్లోనూ కూడా ఉంటాయి," అనాయనంటుంటే, మాటాడకుండా నవ్వేను.

"సిన్మాలో ఫస్ట్ సాంగ్ సిట్యుయేషనేంటీ?"

"మొట్టమొదటిసారి ఆ అడవిలో కొచ్చిన కథా నాయిక హేమ ఆ పక్షుల మధ్య కలతిరుగుతా పాడుతూ వుంటే ఫ్లూటూ, వీణ, వయొలిన్‌లాంటి ఇన్‌స్ట్రుమెంట్స్‌లోంచి ఆ పక్షుల అరుపులూ, కూతలూ మాత్రమే వినిపిస్తా ఉంటాయి," అంటా ఆగేను.

"ఇదంతా ఆ అమ్మాయి ఇమాజినేషనా? పాట పల్లవీ చరణాల్లా కావాలా? రకరకాల రాగాల్లో బిట్లులాగ చేద్దామా?"



"ఎలా చేసినా పర్లేదు సన్నివేశం ఇదీ," అన్నానో లేదో అరనిమిషం కూడా ఆలోచించకుండా కంపోజ్ చెయ్యడం మొదలెట్టేసేరు.

పాటల కంపోజింగ్ అయిపోయాక మర్నాడు మధుర మీనాక్షి గుడికీ, వాళ్ల సొంతూరైన పణ్ణయపురం వెళ్లాక తిరిగి బయల్దేరేం.

*

ఇందిరాగాంధీని చంపేసేరు.


తుఫాను.

నగరంలో నిద్రగన్నేరు చెట్లు, పాతకాలం భవనాలు కూలిపోతున్నాయి. వాహినీ స్టూడియో ముందు పెరిగిన వరదలో కొట్టుకుపోతున్నారు జనాలు.

కొన్నాళ్లపాటు షూటింగులకీ అదీ సెలవంట.

రాత్రీ పగలూ ఆఫీసులోనే ఉండిపోతున్న నేను ఆ లోయలో వదిలేసిన స్క్రిప్టుని గుర్తు చేసుకుంటా తిరిగి రాసే ప్రయత్నం చేస్తున్నానుగానీ ఒక ఇంటర్వెల్ సీను తప్ప మిగతావేం అంతగా గుర్తుకు రావటంలేదు.

చిన్నప్పటివన్నీ గుర్తుకొస్తన్నాయిగానీ, నిన్నా మొన్నా అనుకున్నవి గుర్తు రావడంలేదు... ఏంటీ మెమరీ? బహుశా నేను ఆ అరకులో నిద్రపట్టకుండా



కిక్కివ్వడానికి వేసుకున్నా డెక్స్రిడ్రిన్ మాత్రల రియాక్షనా???

పెరిగిపోతున్న తుఫాను. కరెంటు తీసేయడంతో చీకటైపోయినా ఆఫీసులో నేనూ ఆఫీసుబోయ్ రవణా మట్టుకే ఉన్నాం. వాడిచ్చిన టీ తాగుతా ఆఫీసంతా కలతిరుగుతా తెరిచిన ఒక కిటికీ అద్దాలు కొట్టుకుంటా హోరుగాలి లోపలికొస్తుంటే దాంట్లోంచి చూస్తున్న నాకు పెద్దిబొట్ల సుబ్బరామయ్యగారి 'నీళ్లు' కథ గుర్తుకొస్తంది. ఆ తర్వాత ఈ పరిస్థితులకి ఏమాత్రం సంబంధంలేని పురాణం సుబ్రమణ్యశర్మగారి 'నీలి' దాని తర్వాత కప్పగంతుల సత్యనారాయణ శృంగార కథ 'తెల్లవారుఝాము పాఠాలు' కథ. అప్పుడే అనిపించింది ఈ కథలో పులిరాజు భార్య వేషానికి ఆ పులుసు వై. విజయని పెడదామని. అసలా పులిరాజు వేషానికెవరూ? రావుగోపాలరావుగారైతే చాలా బాగుంటారు కదా?

ఆర్టిస్టులు సర్లే ముందు స్క్రిప్టు?

వర్షం అని కూడా చూడకుండా వాళ్ల ఊర్నించి ఫోన్ చేసిన ప్రొడ్యూసర్ ప్రసాద్‌గారు, "వచ్చే నెల చివరి వారంనించి హీరో కార్తీక్ డేట్స్ మనకి దొరకొచ్చు అనిపిస్తుంది. ఇళయరాజాగారి డేట్స్‌కి ట్రై చెయ్యండి," అనేసి డిస్కనెక్ట్ చేసేరు.

'ఇంకెలాంటి డైవర్షనూ పెట్టుకోకుండా స్క్రిప్టు మీద ఉండాలి,' అనుకుంటా రాస్తున్న నేను అదొక సినిమా రచనలాగాకుండా వెనకటికొచ్చిన వెండితెర నవలలాగ రాయడం.

అలా మొదలెట్టి చాలా తక్కువ టైములో పూర్తి చేసేను. ప్రొడ్యూసర్ ద్వారా కొత్తగా వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్‌తో ఫెయిర్ డ్రాఫ్ట్ రాయించి బైండ్ చేయించేక ఓసారి రమ్మంటా ఆ విజయభాస్కర్ రెడ్డిని పిల్చేను.

వచ్చిన భాస్కర్, "ఏంటి వంశీ?" అన్నాడు.

"చదువు," అంటా బైండు చేసిన స్క్రిప్ట్ ఇచ్చేను.

చాలా తక్కువ టైములో చదవడం పూర్తిచేసిన అతను ఆ పొద్దుటే దిగిన ప్రొడ్యూసర్‌కిచ్చేడు. నవలలు చదవడం బాగా అలవాటైన ఆ నిర్మాత కామినేని ప్రసాద్‌గారు వెంటనే చదివేసేరు. ఆ రాత్రి

మందేస్తూ భాస్కర్‌తో మాట్లాడ్తుంటే ఆ గది దాటు కుంటూ వెళ్తున్న నాకు వినిపిస్తున్నాయా మాటలు.

"నా చిన్నప్పుడు చదివిన కొమ్మూరి సాంబశివ రావు డిటెక్టివ్ నవల్లాగుంది."

"ఔను. సస్పెన్స్ చివరిదాక మెయిన్‌టెయిన్ అయ్యింది."

"డైరెక్టరు పగ బట్టేడనుకుంటాను అసలా సితార కథకీ, దీనికీ పోలికే లేదు."

మర్నాడు ఆఫీసుకొచ్చిన ఎమ్వీ రఘూకిస్తే అతని అభిప్రాయం కూడా ఇదే. అప్పుడే అక్కడికొచ్చిన విజయభాస్కర్ రెడ్డి, "టేకింగ్‌తో మ్యాజిక్‌లు చెయ్యొచ్చు కదా? అందులోకీ ఇళయరాజా మ్యూజిక్," అన్నాడు.

*

ప్రసాద్ స్టూడియోలో కొత్తగా కట్టిన డీలక్స్ థియేటర్లో ఈ అన్వేషణ మొదటి సాంగ్ రికార్డింగ్ ముహూర్తం.

"పాడ్డానికి బాలూగారు లేరు. అమెరికా వెళ్లారు. ముహూర్తం సాంగ్ ట్రాక్ తీస్తే బాగోదుకదా?" అన్నాడా కళ్యాణం.

"ఇదేమాట రాజాగారితో అంటే ఇలాంటి సెంటి మెంట్లు పెట్టుకుంటే పనులవ్వవుకదా?" అన్నారు.

నిజమే. లక్కీగా దొరికిన ఈ డేట్లిప్పుడుగానీ పోతే మళ్లీ ఎప్పుడు దొరుకుతాయో! అనిపించి ఆ ముహూర్తం నాడే ట్రాక్ తీసేశాక, వేటూరిగారు రాసిన ఆ సాహిత్యం చదువుకుని ట్యూన్‌కి సింక్ చేస్తూ నాలో నేనే పాడుకోడం మొదలెట్టాను.

ఆ నెల కాదు ఆ తర్వాతింకో రెండు నెలల తర్వాత దొరికినియ్యి హీరో కార్తీక్ డేట్లు.

ఎప్పుడో అమెరికానించొచ్చిన బాలుగారు వీర బిజీ. ఏ థియేటర్లో చూసినా ఆయన పాడాల్సిన ట్రాక్స్ కుప్పలు తెప్పలు కింద పడున్నాయి. వాటిని చూసి ఏ టెన్షనూ పడకుండా నవ్వుతా మైక్ ముందుకెళ్తున బాలూగారూ రాత్రి పగలనక పాడతానే ఉన్నారు. అలా మూడు నెలల తర్వాత నా పాట వాయిస్ మిక్సింగ య్యింది.



*కీరవాణీ చిలకలా కొలికిరో పాడవేమే*
*వలపులే తెలుపగా విరబూసిన ఆశల*
*విరితేనెలు చల్లగా... అలరులు కురిసిన*
*ఋతువులు తడిసిన మధురసవాణీ!*

వింటుంటే మళ్లీ మళ్లీ వినాలనిపించేలాగుంది పాట.

రాత్రి అది వింటా పార్టీ చేసుకుంటున్నపుడు, "ఈ పాట కీరవాణి రాగంలో చేసేడు మ్యూజిక్ డైరెక్టరుగారు. వేటూరిగారికి సంగీతం తెలీడం వల్ల పల్లవి ఫస్ట్ లైన్ ఆ రాగం పేరుతో మొదలెట్టారు," అంటా భాస్కరంటుంటే మిగతా వాళ్లు వింటున్నారు.

*

భానుప్రియకి ఫోన్ చేసిన నేను, "గ్లామర్ క్యారెక్టరంటే ఏంటీ?" అన్నాను.

"మళ్లీ నాతో చెప్పించకపోతే... మీకు తెలీదా?"

"నాకు తెల్సు. నీతో చెప్పించాలనే."

చెప్పిన తను, "ఎందుకు అడిగేరు?" అంది.

"నేను చేస్తున్న ఈ సినిమాలో నీది గ్లామర్ క్యారెక్టరు," అన్నాను.

"ఔనా... మొన్న సితారలా మళ్లీ ఫోటో సెషన్ గానీ ఉంటుందా?" అంది.

"ఉండదుగానీ ఒకసారి బయల్దేరి ఆఫీస్‌కిరా."

"సరే అడ్రస్ మా అన్నయ్య గోపీకి చెప్పండి."

ఆవేళ నా దగ్గరకొచ్చిన ఆంధ్రభూమి వీక్లీ ఎడిటరైన సి.కనకాంబర రాజుగారు ఈ అన్వేషణ

నవల చూసి సినిమా రిలీజ్ తర్వాత మా మంత్లీ సప్లిమెంటుగా వేసుకుంటానంటూ ఒక కాపీ పట్టుకెళ్లిపోయారు.

దాన్నింకోసారి చదివిన నేను, ఫస్ట్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మెహర్‌బాన్ని పిల్చి, "ఈ నవలని సీన్లుగా విడదీసేక యాక్షన్, డైలాగ్ సపరేట్ చేసేయ్. ఇంక డైలాగంటూ ప్రత్యేకించి రాయక్కర్లేదు," అన్నాను.

మూడు పాటలు రికార్డింగ్ అయిపోయినియ్యి. హీరో హీరోయిన్ల తర్వాత రావు అన్న మెయిన్ క్యారెక్టర్‌కి సత్యనారాయణ, ఫారెస్ట్ ఆఫీసర్ జేమ్స్‌కి శరత్‌బాబు, అసలు హంతకుడు పాండుకి రాళ్లపల్లి అనుకున్నాక ప్రెసిడెంటు పులిరాజుకి దొర (రావు గోపాలరావు)గారికి బదులు నా చుట్టూ కల తిరుగుతున్న కొత్త ఆర్టిస్టు మల్లిఖార్జునరావు. ఇలా కాస్టింగ్ ఫిక్సయ్యాక ఆ తలకోన ఫారెస్ట్‌కి ముందొచ్చే నెర బయలు అన్న ఊళ్లో క్యాంప్ పెట్టేం. టెలిఫోన్ సత్యనారాయణ అని సినిమాల్లో చిన్న చిన్న వేషాలేసే ఆయన్ది అదే ఊరు. పోస్ట్ మేస్టర్ వాళ్లన్నయ్య మూర్తి గారి సాయం బోల్డంత. ఐతే, 'చీకటి పడకముందే వచ్చెయ్యండి అడవిలో పులి తిరుగుతుంది,' అంటూ మాకు వార్నింగిస్తున్నారు మూర్తి.

ఆ తలకోన అడవిలోకి వెళ్లడానికి ముందు ఖాళీ స్థలంలో సెట్టు వెయ్యాలి. ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి చెబితే, "సినిమాలో ఈ ఇల్లు ఎవరిదీ?" అన్నాడు.

"సత్యనారాయణగారిది."

"ఆయన క్యారెక్టరేంటీ?"

"అడవిని చాలా ప్రేమించే ఫారెస్ట్ కాంట్రాక్టర్."

రెండ్రోజులపాటు ఆలోచించిన తరణి కొన్ని స్కెచ్‌లతో దిగేడు. ఆ కాటేజ్, అందులో ఫర్నీచరూ అన్నీ అడవిలో దొరికే రా ఉడ్‌తో చేసినవి. ఎక్కడా దేనికీ చిత్రీపట్టడంగానీ, పాలీష్ చేయడంగానీ జరగలేదు.

"చాలా బాగుంది!" అన్నారు నిర్మాతగారు.

"నాక్కూడా," అన్నాడు రఘు.

" నీ సజెషన్స్ ఏవన్నా ఉంటే చెపవి వంశీ" అన్నాడు తరణి.

❇

శివాలయం దాటితే మరి మొదలయ్యే ఆ తలకోన అడవిలో షూట్ మొదలయ్యింది.

అసలక్కడ వాతావరణం చూస్తుంటే మేం సినిమా షూటింగ్‌కొచ్చినట్టు లేదు. సందడే సందడి. షూట్ జరగనప్పుడు, జరిగినప్పుడు నాతోనే ఉండే వాళ్లు రఘు అసిస్టెంట్లు. నాకోసం పెట్టిన ఆ విల్లీస్ జీపులో నాకంటే ముందెళ్లి ఆళ్లు కూర్చుంటున్నారు. చీకటి పడకముందే వచ్చెయ్యాలి. మరి నైట్ ఎఫెక్ట్‌లో సీన్లున్నాయి ఎలాగా? అదే అర్థంగావటంలేదు.

ఐతే, అంతా 'లోకి' అని పిల్చే రఘు రెండో అసిస్టెంటయిన ఆ లోకేశ్వర్రావు సీనియర్ యాక్టర్ రేలంగి వెంకట్రామయ్యగారి సొంత మేనల్లుడు. ఎంతో సీరియస్‌గా చేస్తున్న పనిని కూడా సరదాపనిలా మార్చెయ్యగలడాడు. అలాంటి కామెడీ లోకీగాడు ఆ వేళ రాత్రి మందు ఎక్కువవడంతో చాలా సీరియస్‌గా మారిపోయేడు. పనికిరాని ఫిలాసఫీ, అడ్డమైన చెత్తా మాటాడ్తున్నాడు. ఇంకో అసిస్టెంటయిన శివతో మాటా మాటా పెరిగి చాలా గొడవైపోయింది. ఎవళ్లూ ఈడికి సపోర్ట్ చెయ్యటంలేదని తన బట్టల బ్యాగ్ సర్దేసుకుని బయల్దేరిపోయేడు.

'అసలే అమావాస్య రోజులు. చుట్టూ చూస్తే అడవి, పులి తిరుగుతుందని ఊరోళ్లు భయపెట్టడాలు అన్నీ గుర్తొస్తున్నాయి. ఈ టైములో ఎక్కడికెళ్తున్నాడీడు?' అనేసి ఆడెనకాలే పరిగెట్టేంకానీ, చీకట్లో కలగల్సిపోయిన లోకీగాడు మాకెవరికీ దొరకలేదు.

దాంతో నిద్రలు లేవు మాకా రాత్రంతా. వీడిలాగెళ్లిపోయిన సంగతి తెల్సిన పోస్ట్‌మేస్టర్ మూర్తి గారూ, మిగతా ఊరోళ్లూ, 'ఎన్నిసార్లు చెప్పాలీ అడవిలో పులి ఒకటి తిరుగుతుందనీ?' అంటూ మరింత భయపెడ్తున్నారు. తెలతెలవారుతుంది. నిద్రలు లేని మేం షూటింగ్‌కు తయారవుతుండగా రాత్రి మోసుకెళ్లిన తన బ్యాగ్ పట్టుకుని నీరసంగా నడుచుకుంటూ వచ్చిన లోకీ ఐదు నిమిషాల్లో తయారయిపోయి మాతోపాటు జీపెక్కేసేటప్పటికి రాత్రి జరిగిందేం కదపలేదు నేను.

ఇక్కడ్నించాడు పొద్దోయేకా తాగేసెళ్లిపోడం పొద్దున్నే వచ్చెయ్యడం మామూలైపోయింది మాకు. ఐతే మా బెంగొక్కటే... అడవిలో పులి.

*

ఫారెస్ట్ ఆఫీసర్ శరత్‌బాబుని హంతకుడు చంపే సీను. ఫారెస్ట్‌కి ముందు సర్వీ తోటలో ఉన్న ఆ గెస్ట్ హౌస్‌కి ఒక రూమ్, చిన్న కిచెన్ ఉన్నాయి. రఘు, తరణి తమ్ముడు భానూ కల్సి దాన్ని మూడు రూములుగా చీట్ చేసేరు. దాంతో హంతకుడా జేమ్స్‌ని దారుణంగా చంపడం, అక్కడికి కార్తీక్ వచ్చి చూసే ఆ సీన్ బానే వర్కవుటయ్యింది.

కనిపించని హంతకుడికి బదులుగా తీస్తున్న హాండ్ హెల్డ్ షాట్స్ ఆ ఇటాలియన్ సినిమా కేట్ ఓ నైన్ టెయిల్స్ నించి ఇన్‌స్పైర్ అయ్యినవే.

ఒరిజినల్‌గా అయితే స్టడీకేమ్‌తో తీసిన షాట్లవన్నీ. ఇక్కడ మనకింకా ఆ ఎక్విప్‌మెంట్ రాలేదు గాబట్టి కాస్త బండగా పొడుగ్గా ఉండే లోకీగాడి పొట్టకి హెడ్ రిమూవ్ చేసిన ఆ ఏరీ టూ సీ కెమెరా కట్టేయడంతోపాటు కళ్లకి గంతలు కూడా కట్టేసి, "ఇదిగో ఒరేయ్ లోకీగా... నీ జబ్బలు పట్టుకుని మేం ఎలా నడిపిస్తే అలా నడవాలంతే," అన్నాం.

"అలాగే బాబూజీ," అంటా మేం చెప్పినట్లు ఆడు చేస్తుంటే అచ్చం స్టడీకేమ్ షాట్స్‌లాగే వస్తున్నాయి.

అలాగే ఆ జెమ్ మూవీస్ క్రేన్ బేస్‌మీద హీరోయిన్ని కూర్చోబెట్టి ఈ చివర కెమెరా పట్టుకుని షాట్స్. ఆ సస్పెన్స్ సినిమాకి చాలా అవస్థలు పడ్తున్న మేం డైలాగ్ రికార్డ్ చెయ్యడానికి మామూలు టేప్ రికార్డర్ పెట్టేం తప్ప, నాగరా టీమ్‌ని పిలవలేదు. ఒక్క సాంగ్స్ తీసే టైమ్‌లో తప్ప.

సైలెంట్‌గా తీసే సాంగ్స్‌లో హీరోయిన్ షాట్స్‌కి మేం ఏ టైములో పిలిస్తే ఆ టైములో వచ్చేసి నిలబడిపోయేది. తన మేకప్ బాగా మోల్డయిన ఆ భాను ప్రియకి ఇప్పుడు ఎలాంటి సవరణలు చెప్పటంలేదు రఘు.

ఆవేళ పొద్దుట్నుంచీ వర్షం. అడవిలోపల ఎత్తైన చెట్లమధ్య వేసిన మంచె దగ్గర షూటింగ్. ముందు



పులి అడుగులు, కొంత దూరమెళ్లేక అవి మనిషి అడుగులుగా మారే షాట్.

కార్తీక్ తడిసిపోకుండా గొడుగు పట్టుకోమని అతని అసిస్టెంటు వేలుకి చెప్పి, హేండ్ హెల్డ్ షాట్ ప్లాన్ చేసిన మేం ఓ పక్కనించి వర్షం కురుస్తున్నా తీస్తానే వున్నాం.

మర్నాడు ఎండ బాగా కాయడం మొదలయ్యే టప్పటికి సాంగ్‌లో హీరోయిన్ సోలో షాట్లు తీస్తా నా భుజానికున్న సంచీలోంచి ఒక కాయితం పొట్లంతీసి విప్పాను. మౌంట్ రోడ్ పేవ్మెంట్ మీద ముప్పై రూపాయిలెట్టి కొన్న ఎర్రటి కాటన్ లాల్చీ అది. ఎండ పొడలు పొడలు కింద పడ్తున్న ఆ పచ్చటి అడవిలో ఈ ఎర్రటి లాల్చీ బాగుంటుందని ఆ స్టోన్ వాష్ ప్యాంట్ మీద ఇదేసుకోమంటే పట్టుకుని పొదల వెనక్కెళ్లిందా భానుప్రియ.

కాసేపున్నాక అదేసుకొచ్చిన మనిషిని పచ్చటి ఆ అడవిలో నీళ్లు నిలబడిపోయున్న ఆ మడుగు అంచులో నిలబెట్టీ, కూర్చోబెట్టీ రిఫ్లెక్షన్ షాట్స్ తీస్తున్న మా ఫీలింగ్స్ ఇలాగలాగ లేవు. సాయంత్రం పసుపు రంగు చీర కట్టుకుని నీళ్లల్లోకి దూకి తడిసే షాటు.

ఆ నెరబయలు గ్రామంలో ఉన్న ఒక ఇంటి ముందూ ఆ వీధిలోనూ పులిరాజు వేషమేస్తున్న మల్లిఖార్జునరావు సీను తీస్తుంటే, 'నిజంగా ఈ వేషం రావుగోపాల్రావుగారేసుంటే ఎంత బాగుండునూ,' అనుకుంటున్న ప్రొడ్యూసర్ల మాటలు నాకు వినిపిస్తున్నాయిగానీ, ఇప్పుడు చేసేదేంలేదు.



నా లోపల బాధేంటంటే మా గోదావరి జిల్లా ముఖ్యంగా పేరూరులాంటి కోనసీమ గ్రామాల్లో గల ఇళ్లూ వీధులు ఇక్కడ లేవు. పాతకాలం ఆర్టిస్టు గణేశ్, మల్లిఖార్జునరావు, బాలాజీ, శుభలేఖ సుధాకర్‌ల మీద సీన్లని నడుపుతున్నాను మొత్తానికి. వీళ్ల తర్వాత ఒక ఇంట్లో రాత్రుళ్లు వై. విజయ, కార్తీక్ సీన్లు.

"రాళ్లపల్లి, లక్ష్మీప్రియ అడవిలో కుండ నెత్తిమీద పెట్టుకునే సీన్లు సినిమాలో అంత సీరియస్సివి కాదు గాబట్టి డే ఫర్ నైట్ చేద్దాం. ఐతే, ఎండ బాగా రావాలి," అన్నాడు రఘు.

బాగా ఎండొచ్చింది.

ఆ సీన్ల పని మొదలయ్యింది.

*

ఫస్ట్‌లో ఎప్పుడో చెప్పాల్సింది ఇప్పుడు చెప్తున్నాను.

అసలా నెరబయలు ఊళ్లో ఇళ్లలాంటి ఇళ్లు ఇంతకుముందెక్కడా చూళ్లేదు. ఆంధ్రా కాదు సరే దగ్గర్లో వున్న తమిళనాడువా అంటే అవీకాదు. ఆ వూరి వాళ్లనడిగితే, 'ఏమో మాకేం తెలుసూ?' అంటున్నారు. తలుపు తెరవగానే సన్నగా, పొడుగ్గా వున్న చీకటి హాలు. దాని సీలింగ్‌కున్న అద్దంలోంచొచ్చే కాంతి తప్ప ఎడా పెడా ఏ కిటికీలూ లేవు. అది దాటుకుంటా ముందు కెళ్తే ఒక చీకటిగది తర్వాత ఇంకో చీకటిగది. బాత్రూమ్, లెట్రిన్ చిట్ట చివరెక్కడో. కొన్ని ఇళ్లకి ఫస్ట్ ఫ్లోర్స్ కూడా ఉన్నాయిగానీ, స్నానానికిగానీ, లెట్రిన్‌కిగానీ వెళ్లాలంటే కిందికి దిగి పెరట్లో చివరదాకా నడవాల్సిందే.

ఆ పోస్టాఫీసు మూర్తిగారి ఇంటి పక్క డాబా గది మల్లిఖార్జునరావు, దమ్మూ, హెయిర్ డ్రస్సర్ పద్మనాభం ఉండటానికిచ్చేరు.

ఐతే రాత్రుళ్లు బాత్రూమ్ ప్రాబ్లమ్ వస్తుందని చాలా తక్కువ నీళ్లు తాగి పడుకుంటున్నాడంట మల్లిఖార్జునరావు.

ఆవేళ బాకరాపేట నించి తెచ్చుకున్న బ్రాందీ బాటిలు ఓపెన్ చేసిన ధమ్‌కి బాగా రాత్రయ్యేక యూరిన్ ప్రాబ్లమ్ వచ్చింది. తూలుకుంటా కిందికి దిగడం చాలా కష్టం.

దాంతో వాళ్లుండే ఆ రూమ్ బయటికొచ్చిన ఆ ధమ్‌కి అద్దం పగలడంతో ఒక కన్నం కనిపించింది. అది చూసిన తను ఇదేదో బానే ఉందని కూర్చుని యూరిన్ అందులో రిలీజ్ చెయ్యడం మొదలెట్టేడు.

కింద హాల్లో సరిగ్గా పగిలిన అద్దం కిందే కొంచెం గాలొస్తుందని మంచం జరుపుకు పడుకున్న ఆ ఇంటి ఓనర్ లావుపాటి భార్య పొట్ట మీద వెచ్చటి పెద్ద ధార పడ్తుంది.

నిద్ర లేచిన భార్య పైకి చూస్తే, 'ఝుమ్మంది నాదం,' అని పాడ్తున్న ధమ్ముగాడి గొంతు.

అంతే-

'ఏవండీ,' అంటా ఆవిడగారు అరవడం, భర్త, పెద్దకొడుకూ డాబా ఎక్కి ఆ దమ్ముని చావబాదడం చాలా స్పీడు స్పీడుగా జరిగిపోయినియ్యి.

రూమ్‌లో నా దగ్గర పనికి పెట్టిన సుబ్రమణ్యం అనే మనిషి ఈ కామెడీ షోని చాలా సీరియస్‌గా చెపుతుంటే విన్న నేను, "మీదీ వూరేనా సుబ్రమణ్యం?" అన్నాను.

"ఔనండీ. ఏంటి సంగతీ?"

"అసలు తలకోన అన్న పేరెలాగొచ్చిందీ అడవికీ?"

"అడవి నడిమధ్యలో చాలా ఎత్తైన కొండ ఉంటది. అది శివుడుండే చోటంట. దాని మీదనిం చెప్పుడూ నీళ్లు కారతా ఉంటాయి. దాని పేరే తలకోన. ఇన్నాళ్లనించి షూటింగ్ చేస్తా అక్కడికెళ్లకపోడం ఏంటి మీరు?" అన్నాడు.

"చాలా దూరమంటగదా సుబ్రమణ్యం?"

"మరీ అంత దూరమేం కాదుగాని, అడవిలో నడిచెళ్లాలి. కానీ చీకటిపడక ముందే వచ్చెయ్యండి అడవిలో పులి తిరుగుతుంది గదా."

ఎదలో లయ పాట బిగినింగ్ అక్కడ తీద్దామని నడిచి బయల్దేరామా మర్నాడు.

కొండలూ, గుట్టలూ కటిక చీకటిగా ఉన్న పొదలూ దాటుతున్నాం.

అలా నానా అవస్థలూ పడతా లేస్తా వెళ్లిన మేం ఆ తలకోనని చూసేక అన్నీ మరిచిపోయేం. సాక్షాత్తూ శివుడి శిరస్సుమీంచి జారుతున్నట్టే ఉన్న జలాన్ని




చూస్తా రఘుని పిల్చి అక్కడున్న చాలా ఎత్తైన చెట్టు చూపించి, "దాని చివరి కొమ్మమీదికెక్కగలవా?" అన్నాను.

తల పైకెత్తి చూస్తా వుండిపోయిన రఘు, "ట్రై చేద్దాం," అంటా కెమెరావాళ్లని పిలుస్తుంటే సెట్ బాయ్ నగేష్‌ని రమ్మని ఆ పై కొమ్మకి ఉయ్యాల తాళ్లు కట్టాలి," అన్నాను.

సరే సారంటా దుర్గై అనే ఇంకొకడ్ని తోడు తీసుకెళ్లిన ఆ నగేష్ నేచెప్పిన చోట తాళ్లు కట్టి ఆ ఎత్తైన ఎర్రటి రాళ్లమధ్యలోంచి వాటి కిందున్న నీళ్లు కాళ్లకి తగిలేంత పొడుగ్గా దించి ఉయ్యాల కట్టేక, హీరోయిన్నందులో కూర్చోబెట్టేం. ఈలోగా పై కొమ్మమీది కెక్కేసిన రఘు వైడ్ యాంగిల్ లెన్స్ వేసి వ్యూ ఫైండర్లోంచి చూస్తే సరసరి లెన్స్ లోంచి కాళ్లు బయటికొచ్చిన ఎఫెక్ట్.

ఎదలో లయా ఎగసే లయా... అన్న ఆ పాటలో మొట్టమొదటి లైన్ తీసి కిందికి దిగేటప్పటికి లంచ్ టైమయ్యింది.

ఆ ప్రొడక్షన్ చంద్ర, రంగవాళ్లు ఈ అడవి మధ్యలోకి భోజనాలు, పాత్రలూ ఎలా మోసుకొచ్చేరో. మోసుకొచ్చి వడ్డించడం మొదలెట్టేరు.

*

షూటింగ్ కోసం చెన్నై నుంచి తెచ్చిన పక్షుల్లో కొన్ని కనబడ్డంలేదు. ఏవయినియ్యాని సెట్‌బోయ్స్‌లో సీనియర్రైన ఆ నగేష్‌ని అడిగితే రాత్రుళ్లు ఎగిరి పోతున్నాయి అంటున్నాడు కానీ అబద్ధం. చంపేసి ఒండుకు తినేస్తున్నారంటాళ్లు. అన్నింటికంటే ఎక్కువ తెల్లటి ఆ అందమైన కుందేళ్లని.

వాళ్లని తిడతా, చిరాకుపడతా... ఆడతా పాడతా షూట్‌కి బయల్దేరుతున్న నేను ఏ చప్పుడూ లేని ఆ అడవిలో అద్భుతమైన నిశ్శబ్దాన్ని రుచి చూస్తున్నాను. ఓషో అన్నట్టు ఆ నిశ్శబ్దంలోనే నిజమైన సంగీతం వింటున్నాను. పగలే చీకటిగా ఉండే ఆ అడవిలో రంగురంగుల అందాల్ని చూస్తున్నాను. ఆ అను భూతుల్ని పంచుకునే ఇంకో తోడులేక నాకు నేనే పంచుకుంటున్నాను. అమృతాన్ని ఒంచుకుంటున్నాను.

*

అడవి మధ్యలో ఉన్న ఆ చిన్ని రైల్వేస్టేషన్లో హీరోయిన్ హేమ రైలు దిగే సీను ఎక్కడ తీద్దాం? అనుకుంటుండగా మా దగ్గరకొచ్చిన విజయభాస్కర్ రెడ్డి, "ఇక్కడికి దగ్గర్లో మా అత్తోరి ఊరయిన పీలేరులో రైల్వేస్టేషనుంది," అంటా ఆ లొకేషన్ డిటెయిల్స్ చెప్పేటప్పటికి బాగుందనిపించి సరే అక్కడే చేద్దాం అనుకున్నాను.

*

తెల్లవారుఝామున నేనెక్కిన ఆ కారు నెర బయలు దాటి బాకరాపేట వేపెళ్తుంది. ఏభైయ్యేళ్ల పైన వయసున్న ఆ కారు డ్రైవరు రెడ్డప్ప మంచి మాటకారిలా అనిపించేటప్పటికి,

"మీదే వూరు?" అన్నాను.

"ఇప్పుడు బాకరాపేటలో ఉంటున్నానుగానీ సొంతూరు చౌడేపల్లి సార్," అన్నాడు.

"అరె! చౌడేపల్లి అంటే మా ఫ్రెండ్ నాయుని కృష్ణమూర్తిగారు నీకు తెలిసే ఉంటది," అన్నాను.

"ఆయన్నాకు తెలీదుగానీ, వాళ్ల నాన్నగారైన రామయ్యగారు తెలుసండి."

కారు బాకరాపేట దాటినా చీకటింకా చిక్కగానే ఉంది. ఆ డ్రైవరు రెడ్డప్పతో ఇంకా మాట్లాడబుద్దేయడంతో, "ఈ ప్రాంతాల్లో కొంచెం ఫేమస్ ప్లేసులు చెప్పు?" అన్నాను.

"బాగానే అడిగారు," అంటా నవ్విన రెడ్డప్ప, "ఇప్పుడు మనం దాటిన బాకరాపేటకీ వెళ్లబోయే పీలేరుకీ మధ్య తగిలే ఒక ఊరిపేరు 'నెమలిగుళ్లు'. అక్కడ బాల వెంకటేశ్వరస్వామి గుడుంది. ఇప్పుడు తిరుపతిలో ఉంటున్న ఆ దేవుడు చిన్నప్పుడు ఈ వూళ్లో ఉండేవాడంట. రాతి ఉయ్యాల కూడా వుంది," అంటుండగా ఒక ఊరొస్తే ఇదే నే చెబుతున్న ఆ నెమలిగుళ్లు అంటా బండి స్పీడు పెంచిన కాసేపటికి ఇంకో ఊరు కూడా దాటేసింది.

"ఇదే ఊరు రెడ్డప్పా?" అన్నాను.

"ఎడంవారిపల్లి. ఈ వూరిలో కూడా ఒక గుడి ఉంది. తిరునాళ్లకి చాలా ప్రసిద్ధి. కానీ ఇంకో విషయానికి ఈ ఊరంటే చాలా ఇష్టపడతాను. నేనే కాదు మా రాయలసీమవాసులు చాలామంది ఇష్టపడతారు," అన్నాడు.

"దేనికీ?" అన్నాను.

"రాజమ్మ హోటలుకి..."

కారు సడెన్‌గా బ్రేక్ పడ్డంతో, "ఆపావేంటీ ఆ రాజమ్మ హోటలుకి తిప్పుతున్నావా?" అన్నాను.

"కాదు సారూ పీలేరు రైల్వేస్టేషన్ ముందు కొచ్చేసేం," అన్నాడు.

లోపలికెళ్లి చూసిన నాకు, 'అరకువెళ్లే దారిలో ఉన్న ఆ త్రైడ రైల్వేస్టేషనంత బాలేదుగానీ పర్లేదు అడవి మధ్య స్టేషన్‌గా మేనేజ్ చేద్దాం,' అనుకుంటుండగా రాత్రి నేను పంపిన నల్లంచు తెల్లచీర కట్టుకుని కార్లోంచి దిగిన హీరోయిన్‌ని చూస్తా ఉండిపోయేను. ఈ చీర సంపాయించడానికి ఎన్ని హ్యాండ్ లూమ్ షాపులు తిరిగేనా మద్రాసులో!

నా దగ్గరకొచ్చి నిలబడ్డ ఆ భానుప్రియ, "మొన్న సితారలోలాగ షూటింగయ్యాక ఈ చీర నాకిచ్చెయ్యాలి," అంది.

"అంత నచ్చిందా నీకు?" అంటే, "చాలా," అన్న కాసేపటికే మొదలైన షూటింగ్ మధ్యాహ్నానికే ఫినిషయ్యింది. భాస్కర్ ఆ వూళ్లో ఉన్న వాళ్ల అత్తా

రింటికి తీసుకెళ్ళేక అక్కడ కాసేపుండి, మరి వెనక్కి బయల్దేరేం.

*

కీకారణ్యం మధ్యలో నడుచుకుంటా వస్తున్న హేమకి ఎదురైన కార్తీక్ అసలా హంతకుడు ఎన్నెన్ని విధాలుగా హింసపెడతా వస్తున్నాడో అడుగుతుంటే చెపుతుంది. కానీ వాళ్ళు మాట్లాడుకుంటున్నది హంతకుడు వింటున్నాడని వాళ్ళకి తెలీదు.

ఈ సీను షాట్స్ తియ్యడానికి ఆ చీకటి వెలుగుల్లో వెతుక్కుంటూ లోలోపలి కెళ్ళిపోతున్నాం.

అలా చాలా దూరమెళ్ళి మొత్తం సీన్ పూర్తి చేసేటప్పటికి సూర్యాస్తమయం దాటింది.

అడవిలో నడుచుకుంటా శివాలయం దగ్గర పెట్టున్న వ్యాన్లు, కార్లు ఎక్కేక బయల్దేర్నియ్యి.

అన్నిటికంటే ఆఖర్న బయల్దేరిన మా విల్లీస్ జీపు హెడ్‌లైట్లు ఆ చీకటిని చీలుస్తుంటే ముందుకి దూసు కెళ్తుంది. ఏ పక్కకి చూసినా చీకటి తప్ప ఇంకేం కని పించటంలేదు. చలిగాలి మాత్రం చెరుగుతుండగా స్పీడుగా వెళ్తున్న మా జీపు సడన్ బ్రేక్‌తో ఆగింది.



డ్రైవర్ పొలికేక.

అంతా తలలు అటు తిప్పి చూస్తే...

పులి.

బ్యాటరీ లైట్లలాంటి కళ్ళతో మమ్మల్నే చూస్తా దారికడ్డంగా కూర్చుని వున్న పులి. మా జీపుని చూసి లేచిన పులి, ఇప్పుడో, ఇంకొన్ని క్షణాల్లోనో మా మీదికి దూకడానికి సిద్ధంగా ఉన్న పులి.

ఒణికిపోతా ఆ పులినే చూస్తున్న మా నోళ్ళలోంచి చొంగలు తప్ప మాటలు రావడంలేదు. వెచ్చగా తడిసి పోతున్నాయి మా దళసరి పంట్లాలు.

ఐపోలేదింకా...




# స్వామీజీsss

❋ శైలజ చందు





కొన్నేళ్ల క్రితం, అంటే నాకు 30 ఏళ్లప్పుడు కొంత మంది స్వామీజీల దగ్గరకు తప్పనిసరిగా పోవాల్సి వచ్చింది.

ఒకటి రెండు విశేషాలు మీతో పంచు కుంటాను.

'అసలెందుకెళ్లావు?' అంటే ఏం చెప్తాం?

మరి కొన్నేళ్ల క్రితం, రేకుల హాల్లో అడవి రాముడు మాట్నీ ఆట కెందుకెళ్లాము? స్వయం స్వేద స్నానాలెందుకు చేశామంటే ఏం చెప్తాం?



ఆనాడు పరిస్థితులు అలా తన్నుకుంటూ తీసుకెళ్లాయి.

సో... పరిస్థితులు, ఎటు తంతే అటు పోతామని అర్థమైంది కదా!

**స్వామీజీ-1**

ఓ పేద్ద హాల్లో సత్సంగాలు జరిగేవి. వంద మంది పట్టేంత హాలనుకోండి.

స్వామీజీ ఒకాయన వేరే ఊరి నుండి వచ్చి, వారం వారం, spiritual lectures చెప్పేవారు. Weekly crash courses.

ఒకావిడ తనకొచ్చిన అనుభవం గురించి చెప్పసాగింది.

పప్పుచారు కాస్తుంటే, తటాలున ఆమెకో అనుభూతి తోచిందట. ఇహ వైరాగ్యం వికసించిందని, ఇహలోక సౌకులపట్ల విరక్తి చెందానని చెప్పింది.

అప్పట్నుండి, డిజైనర్ బ్లౌజుల బదులు సాదా బ్లౌజులే వాడుతోందట. పైథానీ చీరల పైత్యం వదిలిందట. డైమండ్ నగలు కొనమని మొగుణ్ణి డిమాండ్ చెయ్యడం లేదట.

ఆమె వంక మెచ్చుకోలుగా చూశారు గురువుగారు. ఆమె ప్రస్తుత స్థితి చాలా అద్భుతంగా వుందనీ, చివరి స్థితిని అందుకోడానికి ఎక్కువ టైమ్ పట్టదనీ మాతో అన్నారు.

అప్పటికప్పుడు ఆవిడ సెలెబ్రిటీ స్టూడెంట్ అయిపోయింది. విపరీతమైన క్రేజ్ వచ్చేసింది.

మిగిలినవారందరం, పనికిమాలిన సంత మొహాల్లా బాక్ బెంచ్ స్టూడెంట్స్‌లా డిప్రెషన్‌కు లోనయ్యాము.

విచిత్రమేంటంటే, లోలోపల అల్లరి చిల్లరి స్వభావురాలినైన నేను కూడా Spiritual lectures శ్రద్ధగా వినేదాన్ని. ప్రతి వాక్యాన్నీ బుర్రలోకి తోసేసేదాన్ని.

గురువుగారు, క్లాస్ మధ్యలో స్టూడెంట్స్‌కు ప్రశ్నలు వేస్తారు, ఫాలో అవుతున్నామో లేదో చెక్ చేసేందుకు!

జటిలమైన ఆ ప్రశ్నలకు సమాధానాలు సైతం చెప్పగలిగేదాన్ని, నా దుంపతెగా. ఆ ఆన్సర్లు ఇస్తూ, కొంచం తెలివిపూరితంగా వాగుతుండేదాన్ని.

స్వామీజీ నా జవాబుల పట్ల సంతుష్టుడై, 'మీరు కొద్దిగా కృషి చేస్తే చాలు అందుకుంటారు,' అన్నారు

అందుకోవడమేమిటనే అనుమానం వస్తోంది కదా. ఆ మాట ఎక్కువగా వినిస్తూ వుండేది.

ఉదా: 'ఆవిడ అందుకుంటోంది.'

'ఆయనకు అందుకోవడం చేతకావట్లేదు.'

'ఈవిడ ఏనాటికీ అందుకోలేదు.' ఇలా...

మోక్షమా? ఏమో మరి.

డాబామీద, దణ్ణెం పై ఆరేసిన బట్టలే సరిగా అందవే నాకు? మోక్ష దణ్ణెం అందుకోవడం అంత సులభమా?

**స్వామీజీ-2**

ఓసారి, మాకు బాగా పరిచయ మున్న నగర ప్రముఖుడొకాయన ఫోన్ చేసి వారింటికి రమ్మని ఆహ్వానించారు. హిమాలయాల నుండి వచ్చిన అద్భుత స్వామీజీ వారింటికి దయచేశారట. వచ్చి దీవెనలందుకుని వెళ్లమన్నాడు.

ఎవరికివడితే వారికి దర్శనం ఇవ్వరట స్వామీజీ. మనుషుల్ని జల్లెడ పడుతున్నారట. ఆ వడపోతలో అదృష్టం కొందరికే దక్కుతోందట. సిటీలో నలుగురైదురు డాక్టర్స్‌కు మాత్రం కొన్ని స్లాట్స్ వుంచారట ఆయన. వారిలో నేను కూడా వుండడం నా అదృష్టమని చెప్పారు.

"మీరు రండి. ఎలాగైనా దర్శనం ఇప్పిస్తాను."

వెళ్లాము.

ఇంటికెళ్తే ఇల్లంతా తిరణాలని తలపిస్తోంది. కింద హాల్లో గుంపులు గుంపులుగా మనుషులు. స్వామీజీ అద్భుత లీలల గురించి చర్చించుకుంటున్నారు.

హిమాలయాల నుండి వచ్చిన ఆ స్వామీజీకి నూట అరవయ్యో, నూట ఎనభయ్యో యేళ్ల వయసట.

నిద్రపోడు. నీళ్లు తాగడు.

పాలు మాత్రం నాలుగు లీటర్లు పుచ్చుకుంటాడట. ముఖ్యంగా వాష్‌రూమ్ అవసరాల్లేవట.

ఆ మహిమ గురించి విశేషంగా చర్చించుకుంటున్నారు. ఆయన గదిలోంచి వచ్చిన భక్తులు మెట్లమీద నడుస్తూ అబ్బురపడుతున్నారు.

ఆయన వాష్‌రూమ్‌కు వెళ్లకుండా రోజుకు కాసిని నీళ్లు ఆదా చేస్తే, మానవాళి కొచ్చిన లాభమేమిటి?

"ఇంకేమైనా అద్భుత శక్తులు ప్రదర్శిస్తాడా?" అంటే నా ప్రశ్నలను పెడచెవిన పెడుతున్నారు.

వెళ్లి చూస్తే మామూలు అంగీ చొక్కా వేసుకుని వున్నాడు. సగం పద్మాసనం వేసుకుని మాట్లాడుతున్నాడు. నూట అరవై కాదుకానీ, మహా వుంటే యాభై యేళ్లుండొచ్చు.

మాటల్లో ఒకటే స్పీడు, పదును.


తన రైవల్ స్వామీజీని మాటలకందని భాషతో దునుమాడుతున్నాడు.

ఫలానా వేరే స్వామీజీ చాతకానివాడని, ఆయన దగ్గరకు పోయే భక్తులందరూ నపుంసక సన్యాసులని అక్కడికెళ్లే శిష్యుల్ని శాపాలతో దీవిస్తున్నాడు.

అరె, ఎందుకంత కోపం. ఓ చీర కొనుక్కోవాలనుకున్నపుడు నాలుగు షాపులు తిరగడం తప్పా.

అంతవరకూ చూసిన స్వామీజీలు కనీసం సౌమ్యంగా వుండేవారు. ఈయనకు శాంతమే తెలియదు. పైగా భాషలో సంస్కారం శూన్యం.

ఆయన వాగ్ధాటికి (వాగుడు, ధాటీ) భయపడి బయటకొచ్చాను.



ప్రముఖ చలనచిత్ర నిర్మాత స్వర్గీయ శ్రీ పి.పుల్లయ్యగారికి నివాళితో...

లేచి వచ్చేస్తుండగా గమనిస్తే, ఆ గదికి అటాచ్డ్ బాత్‌రూమ్ వుంది.

గది బయట, ఎంతోమంది ఆయన దర్శనం కోసం ఎదురు చూస్తున్నారు. ఒకటే తొక్కిసలాట.

వెళ్లిన గుంపులో ఒక్కరూ నెగటివ్‌గా మాట్లాడరు. ఎంతసేపూ నీళ్లు తాగడు. యూరిన్ రాదు.

కార్లో తిరిగి వస్తుండగా,

"అలా ఎలా అండి. Human physiological functioningకి వ్యతిరేకంగా ఎలా బతుకుతున్నాడు. ఓసారి kidney function tests చెక్ చేయించి చూస్తే? అంతెందుకు, 24 గంటలు అబ్జర్వేషన్ సెల్‌లో పెట్టి తేల్చేస్తే ఓ పనైపోతుంది కదా," అన్నాను.

అల్లా మాట్టాడకూడదని వాళ్లు చెంపలు వేసుకుని, నాకూ వేయబోయారు. కొన్ని ప్రస్తావనలు కూడదు. రాజుగారి అదృశ్య దుస్తుల్ని ప్రశంసించాలి. అంతే!

**స్వామీజీ-3**

చాలా దూరం ప్రయాణించి, ప్రయాణించి ఆయన ఆశ్రమానికి వెళ్లేసరికి మధ్యాహ్నం రెండో మూడో అయింది.

స్వామీజీకి బాగా పెద్ద వయసు.

'పెద్ద వయసంటే?'

'ఆయనకెంత వయసో ఆయనకే తెలియనంత!'

ఆశ్రమం చల్లగా, హాయిగా ఉంది.

ఆయన గది మరింత చల్లగా.

రాతి గచ్చు.

ఎదురుగా స్వామీజీ, కాషాయ వస్త్రాల్లో ఒక చిట్టి దీవాన్ మీద ఆసీనులై వున్నారు.

గడ్డము. కాషాయమూ. పులిచర్మమూ.

వెళ్లీ వెళ్లగానే, గాప్ కూడా ఇవ్వకుండా, ఆయన బోధ మొదలు పెట్టేశారు.

టెంకాయ పాకపు మాటలు.

నెత్తిమీద గుండ్రాయితో కొట్టుకున్నా అర్థంకావు, అది నెర్రివిచ్చాలి తప్ప.

LKG పిల్లాడు  E, C, G గుర్తు పట్టేస్తున్నాడని, ECG క్లాసులో కూర్చోబెడితే ఎలా ఉంటుంది.

అలా ఉంది నా పరిస్థితి.

విపత్కర పరిస్థితులెదురైనపుడు నాకు నిద్ర వచ్చేస్తుంది. పైగా ప్రయాణం చేసి, వళ్లు అలిసిపోయి వుంది. ఆయన మాట్లాడుతుంటే నిద్రకు తూలి పోతున్నా.

చల్లని రాతి గచ్చు మీద నిద్రపోదామన్న ఆలోచన బుర్రని పీకేస్తోంది.

మిగిలిన శిష్యులంతా నిటారుగా కూర్చుని, పటారంగా వింటున్నారు. నేనొక్కదాన్నీ పడుకుంటే బావోదుకదా.

గోడకానుకుని కళ్లు మూసుకున్నాను.

ఎవరైనా చూస్తే, 'ఈవిడ దాదాపు ధ్యాన సమాధిలో వుందని' భ్రమపడతారులే అన్న భ్రమతో.

ఎప్పుడైనా కళ్లు విప్పి చూస్తే, సూటిగా నా కళ్ల లోకే చూస్తూ కనిపించేవారు స్వామీజీ.

రెప్పవేయరు. చూపు తిప్పరు.

ఏ నిముషం చూసినా అదే తంతు, అనిమేషుడై తదేకంగా చూస్తుండేవాడు.

ఇదేమిటి, ఇదేమైనా వశీకరణ చూపా అని కంగారొచ్చింది. ఎందుకైనా మంచిందని గోడ కానుకుని కళ్లు మూసుకున్నా.

క్లాసు రెండు మూడు గంటల పాటు సాగింది. మధ్యలో కొన్నిసార్లు బ్రేక్ ఇచ్చారు. అవి కూడా స్వామీజీ కోసమని ఇచ్చిన  food breaks.

సహజంగా తిండిబోతునైన నేను ఆయన పళ్లెం వంక చూశాను. మూడు విస్తరాకుల విస్తీర్ణంతో ఉన్న విశాలమైన వెండి పళ్లెం.

పది పదిహేను రకాల ఆహారపదార్థాలు.

మీరో, నేనో తినగలిగినది  మచ్చుకైనా లేదు.

మరేమున్నాయి?

ఉడకబెట్టిన సగ్గుబియ్యం. మొలకెత్తిన పెసలు. ఊరూ పేరు తెలియని Salads.

ఇంకా వివరాలు వద్దులెండీ. మీ జీవనాసక్తిని నేనెందుకు తుంచేయాలి. పాపం, పిల్లలూ, భార్యో/ భర్తో గలవాళ్లు.

స్వామీజీకి రక రకాల డ్రింక్స్ కూడా ఇస్తున్నారు.

డ్రింక్స్ అంటే, అబ్బే అవి కాదండీ. మర్యాదకర మైనవే.

"కేరట్ జ్యూస్ తీసుకోండి స్వామీ."

"బీట్ రూట్ జ్యూస్ పుచ్చుకోండి స్వామీ."

"అలోవెరా రసం సేవించండి స్వామీ."

"బచ్చలాకు జ్యూసు పానం చెయ్యండి స్వామీ."

'తినండి , తాగండి' అని అనకూడదు.

అటువంటి మోటు భాషా వ్యవహారశైలి అక్కడ నిషిద్ధం.

పుచ్చుకోండి!

తీసుకోండి!!

తీసేసుకోండి!!!

ప్రాణమైనా, పానమైనా.

విస్తారపు వెండి విస్తారాకులో ఆ తిండేవిఁటి?

ఆ విచిత్ర రసాపానమెందుకు?

మామూలు అన్నం, పప్పు, చింతకాయ పచ్చడితో తింటే ఏమవుతుంది. ఇదేమి జీవితం?

అందులోంచి ఓ పాజిటివ్ అర్థాన్ని పిండారు.

ఆహారం పట్ల, కాఫీ తదితర పానీయాల పట్ల విముఖత్వం కలగడానికే స్వామీజీ అలాటి ఆహారం పుచ్చుకుంటారు. సాత్వికాలోచనలను బలోపేతం చేయాడానికే ఈయొక్క ప్రేతాత్మ పానీయాలట!

*

క్లాసు మధ్యలో స్వామీజీ పొలాలు సాగుచేసే మనిషి వచ్చి కొన్ని మోటర్లు, ఎలెక్ట్రిసిటీ అని, పక్క పొలాలవాళ్ల దౌర్జన్యపూరిత వ్యవాహారాల శైలి గురించి చర్చించి వెళ్లాడు.

మరోమారు ఆయనే అటూఇటూ పోయేవాళ్లను పిలిచి, పాడైపోయిన వీడియో ప్లేయర్ ఎప్పుడు బాగవుతుందోనని రెండు మూడుసార్లు వాకబు చేశారు.

ఎందుకూ ఇన్నిసార్లు వీడియో ప్లేయర్ గురించి అడుగుతున్నాడీయన?

నా బుర్రలో అన్నీ దౌర్భాగ్యపు ఆలోచనలే!

బొత్తిగా భ్రష్టురాలిని.

స్వామీజికి పెళ్లైంది. భార్య కూడా వుంది.

ఆవిడ మెడలో రెండు వరసల స్నేక్ చెయిన్‌కు మంగళ సూత్రాలు, పొడుగాటి నల్లపూసల హారం వేలాడుతున్నాయి. ఆవిడేమీ భక్తుల మాదిరి, స్పిరిచ్యూల్ కబుర్లు చెప్పదు. మామూలు మనుషుల్లా వంకాయ, బీరకాయ మాటలే.

భక్తులు, ఆయనకు పాద నమస్కారం చేయ గానే, పక్కనే కూర్చున్న ఆవిడ తన కాళ్లు చాపేది. మెట్టెలున్న పాదాలు కూడా నమస్కారాలందుకుంటే పూజ పూర్తిగా జరిగినట్టు.

సగం భక్తి శ్రద్ధలవల్ల, మావంటి వాళ్లు రేపు ఇబ్బంది పడకూడదని, ఆమె బాధ.

చచ్చాక సగం బొంది స్వర్గంలోనూ, మిగతా సగం నరకంలో ఇరుక్కుపోతే ఎలా?

నాకేమీ పట్టనట్టు అటూ ఇటూ చూస్తుంటే, ఆవిడ నా పక్కకే వచ్చి, చెప్పులు విడిచింది.

'కాళ్లకు నమస్కారం చెయ్యి,' అని ఆమె వెన్నంటి తిరిగే సహాయకుడు సంజ్ఞలతో హూంక రిస్తున్నాడు.

ఆవిడ  ఆశింపులనూ, వీడి ఆజ్ఞలనూ, నా అమాయకత్వం కింద గట్టిగా పాతిపెట్టి, బిక్క మొగంతో అర్థం కానట్టు చూస్తున్నా.

ఆవిడ  నాకన్నా తెలివిగలది.

నా రెట్టమతాన్ని బాగానే లెక్కగట్టింది.

"మీ హాస్పిటల్ ఎక్కడా?"

అడ్రస్ చెప్పాను.

"మెడికల్ షాపు వుందా?"

"లేకేమి. సెల్లార్‌లో వుంది."

"రేపు వీడొస్తాడు. ఇవి ఇచ్చి పంపించు," అని పర్సు తెరిచి ఓ చీటీ ఇచ్చింది.

"చీర చాలా బాగుంది," చెప్పిందామె.

నా చీరనెవరైనా ప్రశంసిస్తేచాలు, చెట్టెక్కి గంతు లేసే కోతి మాదిరి, ముందూ వెనకా చూసుకోను.

చీర జన్మ నక్షత్రం నుండీ, బ్లౌజు బారసాల వరకూ దాని బయోగ్రఫీ వివరిస్తాను.

"ఇది గద్వాల్ జరీ చీరె. అరుదైన రంగుల సమ్మేళనం. షాపుల్లో దుర్లభం సుమా," అంటూ చీర గురించి ఓ షార్ట్ ప్రెజెంటేషన్ ఇచ్చా.

"మరి నీకెలా దొరికింది?"

దొరికానురా దేవుడా!!

"నా వద్దకు ఓ బట్టల మూటతను వస్తాడండి."

"ఈసారి నాక్కూడా రెండు చీరలు పక్కన పెట్టించు."

"ఆ మాట చెప్పాలా అమ్మా," నేను మూగ బోయానని అసిస్టెంటు డబ్బింగ్ చెప్పాడు.

వీణ్ణి తన్ని తగలెయ్యా.

పులి చర్మమ్మీద కూర్చునే స్వామీజీ పెళ్లెందుకు చేసుకున్నట్టో.

సరే, కామిగాని వాడు మోక్షగామి కాడు.

కాస్త కాపురాలు, గట్రా  చేస్తేనే కదా, వైరాగ్యం వంటబట్టేది.

ఆవిడ ఆయన పక్కన కూర్చునేది కానీ ఇద్దరూ పరస్పరం మాట్టాడుకోవడం చూడలేదు.

ఎప్పుడైనా ఒకరిమీద ఒకరికి చిరాకొస్తే గొడ వాడుకుంటారా?

భార్యాభర్తలన్నాక,  ఏదో ఒక పూట  సామ రస్యం లేకపోవడం సహజం కదా.

ఈకాలపు ఇల్లాళ్లవలె, 'నీమొహంలే, నీకేం తెలుసు?' అనగలదా ఆయన్ని?

*

ఆశ్రమ భక్తుల్లో రాళ్లదే డామినేషన్.

అక్కడ అందరూ జ్ఞానులే, నేను తప్ప.

నాకన్నా సీనియర్లు. పఠనాసక్తి కన్నా, బోధనాసక్తి మెండు.

స్వామీజీ తీసుకునే క్లాసుల మధ్య బ్రేక్ వచ్చినపుడు వాళ్లకొచ్చినదంతా నాకు నేర్పెయ్యాలని పోటీ పడ్డారు.

'మీలో ఉన్న పరమాత్మను దర్శించండి'.

'ఆలోచనలు రాకుండా మనస్సుని కట్టడి చెయ్యి.'

'బుర్రని బ్లాంక్‌గా అట్టిపెట్టు.'

'మనసు మాయలో పడకు. అది నిన్ను గారడీ చేస్తోంది.'

'సృష్టి మారదు. దృష్టి మార్చు'

'శ్వాసమీద ధ్యాస పెట్టు.' అని శాసనం చేశారు.

'అసలు మోక్షమో, ఇంకొకటో నాకెందుకు?'

'రాకపోతే, మళ్లీ జన్మెత్తాలి.''

'ఎత్తుదాం. అప్పుడింకేవో కొత్త చీరలు కట్టొచ్చు.'

'ఆడపిల్లలా పుడతావన్న గేరంటీ ఏంటీ? చీడ పురుగులా పుడితే, చీరెలా కడతావు?'

భక్తుల మధ్య వేదాంతపు చర్చలు అనంతంగా సాగేవి. అర్థరాత్రైనా సరే, ఓ పట్టాన తేలేవి కాదు.

వారందరిలో ఓ కామన్ లక్షణం కనిపించేది. చూసిన ప్రతిదానిలోనూ వేదాంతార్థాన్ని గోచరించే వారు. ఓ వేళ కనిపించకపోతే వీళ్లే పిండుతారు.

ఉదా: ఆవు నెమరు వేస్తూ నడుస్తోంది.

"చూశారా. శ్రవణం సరిపోదు, మననం చేయాలి."

'ఏకాన్తేన శ్రవణార్థాను సంధానం మననం భవతి.'

అని గమనంలో వున్న గోవు చెబుతోంది.

"ఏమండీ, నాకు ధ్యానంలో కూర్చుంటే చాలు, పుట్టి పాడు ఆలోచనలు వస్తున్నాయండి," అన్నారొకరు.

"రానివ్వు బాబూ, రానివ్వు. విచ్చలవిడిగా చెత్త ఆలోచించు. ఆ బురదనుండే కదా, కైవల్య కమలం విరిసేది," చెప్పారింకొకరు.

వారందరికీ మనసంటే మహా మంట. వేదాంత ధోరణిలోనికి పోనీయకుండా దడి కట్టి మాయచేసేది మనసేనని దాన్ని తిట్టి తిట్టి సాధించేవారు.

"గంగాళంలో మునకలేసే చెంబుని చూశారా? మన మనస్సు కూడా అల్లాంటిదే! సరైన నిర్ణయం తీసుకోనివ్వదు. అటూ ఇటూ డోలాయమానంగా, ఆ చెంబువలె వూగుతుంది."

"నాకు నిద్ర వస్తోందండి. నే పోయి పడుకుంటాను."

"చూశావా. నీ మనసు నిన్ను ఎలా మభ్యపెట్టి తీసుకెళ్తోందో. మంచి మాటలు విననీకుండా పెడదారి పట్టిస్తోంది," అని ఆపేసేవారు.

ఆ మనసు గనక కనిపించాలీ, వీరంతా దాన్ని mob Lynch చేసి చంపేస్తారు.


అంతా పాజిటివ్, పాజిటివ్ అంటూ పూనకాలు తెచ్చుకునేవారు. ప్రతి విషయంలోనూ పాజిటివిటీ పిండాల్సిందే.

ఒకాయన తన పాజిటివిటీ ఎంత గొప్పగా వుందో చెప్పే నిదర్శనం చెప్పాడు. సత్సంగానికి వస్తుండగా దారిలో కారొకటి స్పీడుగా వెళ్తూ బురద చిమ్మిందిట.

బట్టలు చూపించాడు. చొక్కా అంతా బురద చుక్కల డిజైన్.

"కోపంతో వాడిని రెండు తిట్లు తిట్టొచ్చు. అది ఒక ఆప్షన్. అలా కాకుండా వాణ్ణి క్షమించితే, అంతులేని శాంతిని పొందగలం. మనలోని శాంతి లెవెల్స్ ఎలా వున్నాయో చెక్ చేసుకునేందుకు అద్భుతమైన అవకాశమిచ్చాడా కారుతమ్ముడు.

"వాడు బురద చిమ్మినట్టు, మనం కూడా లోకమంతా పాజిటివిటీని చిమ్మాలి.



"ఎలా వుంది? మీరు కూడా ప్రతి విషయం నుండీ పాజిటివ్ పాలు పితకండి."

*

తర్వాత క్లాసు డాబా మీద జరిగింది.

అప్పటికి, సాయంత్రం రాత్రిగా మారుతోంది.

దూరంగా పొలాలు.

నిశ్శబ్దం.

పైన చంద్రుడు.

డాబా మీద పాకిన సన్నజాజి తీగెలు. ఒంటరిగా కూర్చోవాలనిపించే వాతావరణం.

భక్తులంతా గోలగోలగా పైకొచ్చారు.

స్వామీజీ రావడానికింకా టైముందనుకుంటా.

పడక్కుర్చీ వేశారు. దాన్ని బాగా దులిపారు.

కర్రలున్నాయో లేదో చెక్ చేశారు. పక్కనే రాగి చెంబులో పానీయమొకటి పెట్టారు.

ఆయన వచ్చి కూర్చున్నాడు.

భక్తురాళ్లంతా, పడక్కుర్చీ చుట్టూ చేరారు.

మోకాళ్ల మీద కూర్చుని, నుంచున్నారు.

Posture అర్థం కాలేదు కదా!

కాళీయుడి మడుగులో పడగెక్కిన కృష్ణుడి చుట్టూ గోపికలవలె ఆయన చుట్టూ చేరారు.

తినడానికేవేఁటేవేఁటో పదార్థాలను గిన్నెలతో, దొన్నెలతో తెచ్చి, 'కొద్దిగా తీసుకోండి, పుచ్చుకోండి,' అంటూ ఆయన్ని గారాబం చేస్తున్నారు.

వీళ్లు గారాబాలు పోతున్నారు.

అప్పటి వరకూ నిరాఘాతంగా ఆహార జ్యోసోద్యమం సాగుతూనే ఉంది కదా!

మళ్లీ ఏం తీసుకోవాలి. ఏం పుచ్చుకోవాలి.

ఆ తంతు చూస్తున్న నాకే పొలాల్లోకి పరుగు తీసి, పురుగు మందు పుచ్చుకోవాలనిపిస్తుంటే...

ఆయనకెలా ఉందో...

భక్తులందరూ ఉల్లాసంగా ఉన్నారు. పంచ్ లేని జోక్‌లు చెప్తున్నారు. పావుగంట నేరేట్ చేసి, చేసి, చెప్పిన వారొక్కరే పగలబడి నవ్వుతున్నారు.

స్వామీజీ మూడ్ మధ్యాహ్నం వలె intenseగా లేదు.

"ఒరే XYZ, పాట పాడరా," అన్నాడు ఒకామెను ఉద్దేశించి.

ఆడవాళ్లని ఒరేయ్ తురేయ్ అని పిలుస్తాడేమీ?

స్వామీజీ కోరిక పై పాటెత్తుకుంది. హిట్ సాంగ్స్ తప్ప, mediocre పాటలు వినలేను. వంట్లో శక్తి ఆవిరై పోతుంది.

పాట కాగానే ఆవిడకు అభినందనల వెల్లువ.

ఇంకో పాట పాడేందుకు సిద్ధమైంది.

మెట్లకడ్డంగా భక్తులు. పోనీ దూకేస్తే?

నాకు తెలివితక్కువ, తెగింపెక్కువ. అయినా గానీ, ఎప్పుడోగానీ దూకను.

"ఇంటికి ఫోన్ చేసి వస్తాను," అంటూ భక్తుల మధ్యనుండి దారి చేసుకుంటూ కిందికెళ్లి, ఓ పావు గంట తర్వాత తిరిగి వచ్చాను.

ఇంటిదగ్గర పిల్లాడు ఏడుస్తున్నాడని, అర్జంటుగా వెళ్లాలని చెప్పా.

*

"అసలు ఫోన్ చేశారా మీరు? నిజం చెప్పండి?"

"ఏవిఁటండీ మీ అనుమానాలు? ఫోన్ చెయ్యాలా? పిల్లాడెక్కడో ఏడుస్తుంటే నా తల్లి హృదయానికి తెలియదా?"



చందు శైలజ ప్రాథమిక విద్యాభ్యాసం తెనాలిలో, వైద్యవిద్య గుంటూరు మెడికల్ కాలేజీలో, పోస్ట్ గ్రాడ్యుయేషన్ మణిపాల్‌లోను సాగించారు. ప్రస్తుతం ఓమన్‌లోని, ఒక గవర్నమెంట్ హాస్పిటల్‌లో గైనిక్ విభాగానికి హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా పనిచేస్తున్నారు. ఇద్దరు పిల్లలు- నైమిష, నీహార్ వైద్యవృత్తికి సంబంధించని రంగాలలో స్థిరపడ్డారు.



# Walking By Godavary River On a Rainy Evening

*Satyam Sikha Moorty*


*When I was a boy of five,
my mother once whispered that the
river Godavary was a Great Mother.
And the gentle sounds of its waters echoed
in my ears for several flowing years,
farther though the river was.*

*When I was in seventh grade,
my geography books portrayed
the river's origins at Nasik Triyumbuk
in the west, its limping flow eastward,
gently cutting narrow gorges of eastern
ghats, the hilly ranges, affectionately
joining the Bay of Bengal.*

*When I was a teenager, once I walked
by the hallowed river on a rainy evening.
That was the first time ever I looked
at the river closely. Then I felt the beat
of the river's roar drowning my mother's
sacred whispers of long past years.*

*The river seemed gorgeous in its turbulence;
its raw, rushing waters were ferocious
like demons of Vedas; the tiny scattered
dinghies floated like prancing horses.*

*I mused. Befuddled between myth and
naked
reality, I couldn't reconcile that Lord Rama
and his beloved Sita of Ramayana had
their sacred abode on the river's banks.*



***Satyam born in Madanapalle, Chittoor District. He did his Ph.D in American Literature from the University of Utah, Salt Lake City, and taught for 31 years at Southern Utah University, Cedar City, Utah. His scholarly articles and poetry are published in the U.S., India, France, Spain, Romania, Moldova, Azerbaijan, and Ukraine. He published a book of poems and short stories.***



శ్రీ అట్లూరి & జలపతి

# ఆరు నెలల్లో ఆరు హిట్లే!

2022 ప్రథమార్థంలో అతిపెద్ద హిట్... ఆర్ఆర్ఆర్. రాజమౌళి బ్రాండ్ నేమ్‌తో భారీ అంచనాల మధ్య విడుదలైన ఆర్ఆర్ఆర్ పూర్తి స్థాయిలో మెప్పించలేదు. బాహుబలి చిత్రంలా దేశమంతా ఊపెయ్యలేదు. కానీ, తెలుగునాట, అమెరికాలో, బాలీవుడ్‌లో ఈ సినిమా రికార్డు వసూళ్లు అందుకొంది.

కొన్ని ప్రాంతాల్లో బయ్యర్లు, మరికొన్ని ప్రాంతాల్లో ఎగ్జిబిటర్లు లాస్ అయ్యారు. పెట్టిన పెట్టుబడితో పోల్చి చూస్తే, ఈ సినిమాకు వచ్చిన లాభాలు తక్కువే అయినప్పటికీ... ప్రపంచవ్యాప్తంగా అన్ని భాషల్లో కలిపి వచ్చిన వసూళ్ల మాత్రం 1000 కోట్ల పైనే.

బాహుబలి 2 తర్వాత రాజమౌళి ఖాతాలో మరో 1000 కోట్ల వసూళ్ల చిత్రం ఇది. ఇక హీరోలుగా నటించిన ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లకు ఈ సినిమా ఎంతో మేలు చేసింది. వారికి పాన్ ఇండియా ఇమేజ్ వచ్చింది. వారి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ చిత్రంగా నిలబడింది.

### *కేజీఎఫ్ 2 మరో బాహుబలి 2!*

ఈ ఏడాది నిజమైన బ్లాక్ బస్టర్ కన్నడ నుంచి అనువాదమైన కేజీఎఫ్-2కే చెందుతుంది. మొదటి ఆరు నెలల కాలంలో ఇండియాలో అతిపెద్ద హిట్ మూవీ ఇదే. ఈ సినిమా ఆర్ఆర్ఆర్ కన్నా రెండు వందల కోట్లు అదనంగా కొల్లగొట్టింది హిందీలో. హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ... ఇలా అన్ని భాషల్లో లాభాలు చూపించింది. తెలుగు నాట ఏకంగా 75 కోట్ల రూపాయల షేర్ అందుకోవడం అంటే మాటలు కాదుకదా!

అనువాద చిత్రం కాబట్టి దీనికి మొదటి స్థానం ఇవ్వలేదు కానీ పెట్టిన పెట్టుబడికి, వచ్చిన లాభాలతో కంపేర్ చేసి చూస్తే ఈ ఏడాది తెలుగులో కూడా ఇది అతిపెద్ద హిట్ అని చెప్పొచ్చు. రాజమౌళి సినిమా మలయాళ, కన్నడ, తమిళ భాషల్లో నష్టాలు చూసింది. కానీ, కేజీఎఫ్-2కి మాత్రం అన్ని చోట్లా లాభాల పంట.

### *మూడు సూపర్ హిట్లు*

ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్ 2 భారీ బ్లాక్ బస్టర్లు. ఆ స్థాయిలో కాకపోయినా మంచి సూపర్ హిట్స్ కూడా దక్కాయి. అందులో మొదటిది- డీజే టిల్లు. చిన్న సినిమా పెద్ద హిట్ అంటే డీజే టిల్లు అని చెప్పాలి. 'ఏంది రాధికా' అంటూ యువ హీరో సిద్ధూ జొన్నలగడ్డ చెప్పిన డైలాగులు, కామెడీ కుర్రకారుకి బాగా నచ్చాయి. ఈ సినిమా పెట్టిన పెట్టుబడికి మూడింతలు సంపాదించింది. ఈ ఏడాది సూపర్ హిట్ చిత్రాల లిస్ట్‌లో ఇది ఒకటి.

మరో చిన్న చిత్రం మంచి సూపర్ హిట్‌గా నిలిచింది. అదే అడివి శేష్ నటించిన మేజర్. ముంబై దాడుల నేపథ్యంలో సాగిన ఈ బయోపిక్ తెలుగులో 15 కోట్ల వరకు వసూళ్లు అందుకొంది. హిందీలో



చెప్పుకోదగ్గ కలెక్షన్‌ని పొందింది. అమెరికాలో మిలియన్ డాలర్ల వసూళ్లు అందుకొంది.

విక్రమ్... ఈ ఫలితం ఒక ఆశ్చర్యం. కమల్ హాసన్ సినిమాకి తెలుగులోనే కాదు తమిళనాట కూడా మార్కెట్ పోయింది అనుకున్న సమయంలో వచ్చింది. దర్శకుడు లోకేష్ కనగరాజు తీసిన ఈ సినిమా దాదాపు 17 కోట్లు కొల్లగొట్టింది తెలుగునాట. ఇక తమిళనాట అన్ని రికార్డులను తుడిచిపెట్టింది. అమెరికాలో ఏకంగా 2.8 మిలియన్ డాలర్ల వసూళ్లు పొందింది. మన తెలుగు వరకు చూస్తే... 5 కోట్ల రూపాయలకు నిర్మాత సుధాకర్ రెడ్డి కొన్నారు. 17 కోట్లు వచ్చాయి. అంటే మూడింతల లాభం.

నాగార్జున, నాగచైతన్య నటించిన *బంగార్రాజు* సంక్రాంతి కానుగా విడుదలై ఒక మోస్తరు విజయం సాధించింది. పండుగ సీజన్ కలిసొచ్చింది. పెట్టిన పెట్టుబడి కన్నా ఎక్కువ వచ్చింది. తెలంగాణలో పెద్దగా ఆడలేదు కానీ ఆంధ్ర, సీడెడ్‌లో లాభాలు చూసింది. ఓవరాల్‌గా హిట్ ఖాతాలో పడింది. మొత్తంగా ఆరు సినిమాలు మాత్రమే ఈ ఆరు నెలల్లో హిట్ అనిపించుకున్నాయి.

### *సూపర్ హిట్‌కి కొద్దీ దూరంలో!*

పెద్ద హిట్ అవుతాయనుకున్న పలు సినిమాలు యావరేజ్ కలెక్షన్లతో సరిపెట్టుకున్నాయి. ఈ లిస్ట్‌లో భీమ్లానాయక్ నిలుస్తుంది. పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టుకొంది. మొదటి నాలుగు రోజులు దుమ్ము రేపింది. అయితే, రాజకీయ కారణాలతోపాటు పూర్తిస్థాయి మసాలా చిత్రం కాకపోవడంతో మొదటి వారం తర్వాత చతికిలా పడింది. భారీ వసూళ్లు వచ్చాయి. కానీ అమ్మిన రేటు కూడా ఎక్కువే. దాంతో, ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు స్వల్ప నష్టాలు చూశారు. సూపర్ హిట్ కావాల్సిన సినిమా దగ్గర్లో ఆగింది.

అనిల్ రావిపూడి తీసిన *ఎఫ్ 3*... ఎబో యావరేజ్ చిత్రం అని చెప్పొచ్చు. ఇది కూడా సూపర్ హిట్ కావాల్సిన మూవీ కానీ ఎందుకో పెద్దగా ఆడలేదు. అయితే, నిర్మాత దిల్ రాజుకి, డిస్ట్రిబ్యూటర్లకి లాభాలు వచ్చాయి. వెంకటేష్, వరుణ్ తేజ్ నటించిన ఈ మూవీ *ఎఫ్ 2*కి సీక్వెల్. మొదటి భాగంతో పోల్చితే నిరాశపరిచింది.

### *గుడ్డిలో మెల్ల!*

అశోకవనంలో అర్జున కల్యాణం, సర్కారువారి పాట వంటి సినిమాలు పూర్తిగా ఫ్లాప్ అని చెప్పలేం. దిల్ రాజు నిర్మించిన రౌడీ బాయ్స్ కూడా అంతే.

మహేష్ బాబు హీరోగా నటించిన సర్కారువారి



పాట సినిమా దాదాపు 100 కోట్లు కలెక్ట్ చేసింది. అయినా, కొన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ అందుకోలేక పోయింది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను సూపర్ హిట్‌గా క్లెయిమ్ చేసుకున్నప్పటికీ, భారీ బడ్జెట్ కారణంగా ఈ సినిమా లాభాలు అందుకోలేక పోయింది.

ఇక *అశోకవనంలో అర్జున కల్యాణం* సినిమాది మరో వ్యథ. ఈ సినిమాకు కొంత పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ చిన్న సినిమాల్ని జనం థియేటర్లలో చూడడం మానేశారు. దీనికితోడు ఆ వెంటనే వారం రోజులకు *సర్కారువారి పాట* థియేటర్లలోకి రావడంతో విశ్వక్‌సేన్ సినిమా బాక్సాఫీస్‌లో నలిగి పోయి, చితికిపోయింది.

దిల్ రాజు నిర్మించిన *రౌడీ బాయ్స్* నష్టాలు రాబట్టలేదు. తన వారసుడిని హీరోగా పరిచయం చేసిన దిల్ రాజు తన బ్రాండ్ వాల్యూతో సినిమాని నిలబెట్టారు.

### అపజయాలు... దారుణ అపజయాలు!

ఎప్పుడైనా విజయాల కన్నా అపజయాలు ఎక్కువ ఉండే పరిశ్రమ... సినిమా పరిశ్రమ. అందులోనూ ఘోరంగా అపజయం చెంది కోట్ల రూపాయల నష్టం తెచ్చిన చిత్రాలు ప్రధానంగా రెండు. ఒకటి ఆచార్య, రెండోది రాధేశ్యామ్.

| | |
|---|---|
| **ఆర్ ఆర్ ఆర్** | **బ్లాక్‌బస్టర్** |
| **కేజీఎఫ్ 2** | **బ్లాక్‌బస్టర్** |
| **డీజే టిల్లు** | **సూపర్ హిట్** |
| **విక్రమ్** | **సూపర్ హిట్** |
| **మేజర్** | **సూపర్ హిట్** |
| **బంగార్రాజు** | **హిట్** |

చిరంజీవి, రామ్‌చరణ్ హీరోలుగా నటించిన ఆచార్య సినిమా భారీ అంచనాల మధ్య వచ్చి అట్టర్ ఫ్లాప్ అయింది. ఈ సినిమా కొన్న వారు దాదాపు 80 శాతం పెట్టుబడి నష్టపోయారు. ఇక ప్రభాస్ హీరోగా నటించిన పాన్ ఇండియా సినిమా రాధేశ్యామ్ కూడా భారీ ఎక్స్‌పెక్టేషన్స్ మధ్య వచ్చి అట్టర్ ఫ్లాప్ అయింది. ఈ సినిమా కొన్నవారు 40 నుంచి 50 శాతం నష్టాలు చూశారు

ఈ రెండు సినిమాల రేంజ్‌లో కాకపోయినా, శర్వానంద్ నటించిన *ఆడవాళ్లు మీకు జోహార్లు* అనే సినిమా కూడా ఓ మోస్తరు అంచనాల మధ్య వచ్చి డిజాస్టర్ అయింది. వరుణ్‌తేజ్ నటించిన *గని*, రవితేజ హీరోగా రూపొందిన *ఖిలాడీ* సినిమాలు కూడా ఈ లిస్ట్ లోకే వస్తాయి.



ఈ సినిమాలతోపాటు రానా నటించిన *1945*, అశోక్ గల్లా నటించిన *హీరో*, *గుడ్‌లక్ సఖి*, *సెబాస్టియన్*, *సమ్మతమే*, *స్టాండప్ రాహుల్*, *మిషన్ ఇంపాజిబుల్*, *భళా తందనాన*, *శేఖర్*, *విరాటపర్వం*, *గాడ్సే*... ఇలా చాలా సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. ఎలాంటి అంచనాలు, ప్రచారం లేకుండా ఇలా వచ్చి అలా వెళ్లిన సినిమాలు పదుల సంఖ్యలో ఉన్నాయి.

ఇలా టాలీవుడ్ బాక్సాఫీస్, కొన్ని మెరుపులు, మరెన్నో మరకలతో ముగిసింది తన తొలి అర్ధభాగాన్ని ముగించింది.

# FIA HOME FOODS™®

we love food



*It all started with the passion for food and a simple idea. Within each individual home is a unique tradition and way of cooking, using age-old ingredients and recipes passed down to generations with love and care. We gathered a team of inspirational women to share and create their own recipes to bring back those nostalgic flavours to you.*

*Our idea is to deliver this love and care to your homes, in the form of our mouth-watering and remarkably fresh range of sweets, savouries and pickles. Just one taste will take you back to your sweet childhood memories and that's our guarantee!*



Foodies In Andhra #Luv Fia

TO ORDER FROM OUR EXQUISITE HANDMADE RANGE OF FOOD VARITIES
PLEASE VISIT OUR WEBSITE

www.fiahomefoods.com

# WE ARE LOOKING
## for FRANCHISEE PARTNERS

CURIE LEARNING
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**